విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 15, డిసెంబర్ -2025 8 పేజీలు

విద్యారంగ అభ్యున్నతికై ఎస్టీయు కృషి ప్రశంసనీయం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

వివరాలు మెయిన్‌లో

రాజంపేట జిల్లా కేంద్రం కోసం రిలే నిరాహారదీక్షలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: అన్ని అర్హతలున్న రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేస్తూ జెఏసి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం టోల్ గేట్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్ద రిలే నిరాహారదీక్షలు చేపట్టారు.మొదటి రోజు జెఏసి నాయకులు పోతురాజు నవీన్,నార్జాల హేమరాజ్, అంకిపల్లె భువనేశ్వర్, మల్లెం హేమంత్ కుమార్, డాక్టర్ సయ్యద్ అహ్మద్, మందపాటి శంకరయ్య, ఉత్తరాది శివకుమార్ రిలే నిరాహారదీక్షల్లో కూర్చున్నారు.ఈ సందర్భంగా జెఏసి నాయకులు ముత్యాల పెంచలయ్య,ఎస్ఎన్ శ్రీనివాసులు,ఎంవి కుమార్,ఎం తులసి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం అన్నమయ్య జిల్లా విభజనను అశాస్త్రీయంగా చేసిందని దీని వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని ఈ ప్రాంత ప్రజలు అనేక నెలలుగా ఉద్యమాలు చేస్తున్నా ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రానందువలన ఇజెఏసి, జెఏసి ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు ప్రారంబించామన్నారు. పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వరనాయుడు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుంచి రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయ కేంద్రంగా,పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రంగా కొనసాగుతోందన్నారు. రాజంపేట ను జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేశారు.టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్ మాటాడుతూ రాజకీయ స్వార్థం కోసమే వైసిపి రాయచోటిని జిల్లా కేంద్రం చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎంపిటిసి బండారు మల్లిఖార్జున,జనసేనపార్టీ నాయకులు ముత్యాల కిషోర్,టిడిపి మైనార్టీ నాయకులు సయ్యద్ మెహతాజ్ బేగం,జిక్రీ, నాగోలు అమర్ నాథ్,మారెళ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య విలువల ప్రతీక వాజ్‌పేయి

వాజపేయి కాంస్య విగ్రహం ఆవిష్కరణ
ఉత్తరాఖండ్ రాష్ట్ర సీఎం పుష్కర్ సింగ్ ధామి

విశాలాంధ్ర-మదనపల్లె: అటల్ - మోదీ సుపరిపాలన యాత్ర కార్యక్రమం లో భాగంగా మదనపల్లిలోని అన్నమయ్య కూడలిలో శత జయంతి ఉత్సవాలలో భాగంగా మాజీ భారత దేశ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి కాంస్య విగ్రహాన్నిఉత్తరాఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఆవిష్కరించారు. మదనపల్లిలోని టిప్పు సుల్తాన్ మైదానంలో ఏర్పాటుచేసిన సభలో పుష్కర్ సింగ్ ధామీ మాట్లాడుతూ భారతీయ రాజకీయాల్లో అటల్ బిహారీ వాజ్‌పేయీ దూరదృష్టి గల పరిపాలకుడిగా, ప్రజాస్వామ్య విలువల ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. అటల్ జీ జీవితం దేశభక్తి, మానవీయ విలువలు, సుశాసనానికి ప్రతిరూపమని తెలిపారు."ప్రభుత్వాలు వస్తాయి-పోతాయి, కానీ దేశం నిలబడాలి" అనే అటల్ జీ మాటలు యావత్ భారతానికి మార్గదర్శకమని అన్నారు. అటల్ జీ ప్రధానమంత్రిగా దేశాన్ని శక్తివంతమైన దిశలో నడిపారని, అణు పరీక్షలు, రహదారి ప్రాజెక్టు, గ్రామీణ రహదారులు, టెలికాం విప్లవం వంటి చారిత్రక నిర్ణయాలతో దేశ అభివృద్ధికి పునాదులు వేశారని తెలిపారు.నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం వేగంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నదని, స్టార్టప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, వోకల్

ఫర్ లోకల్, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా భారతదేశం స్వావలంబన దిశగా ముందుకెళ్తోందని చెప్పారు. భారత్ ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగిందని, అంతర్జాతీయ మాన్యుఫాక్చరింగ్ హబ్‌గా రూపాంతరం చెందుతోందని పేర్కొన్నారు. చంద్రయాన్-3, ఆదిత్య ఎల్-1 వంటి అంతరిక్ష విజయాలు, కోవిడ్ సమయంలో స్వదేశీ వ్యాక్సిన్ ఉత్పత్తి, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాల నిర్మాణం మోదీ దూరదృష్టికి నిదర్శనమన్నారు. గ్రామాలన్నీ రహదారులతో అనుసంధాన మవడం, వందే భారత్ రైళ్లు, విమానాశ్రయాల విస్తరణ దేశ అభివృద్ధికి మైలురాళ్లుగా నిలిచాయని తెలిపారు.అలాగే అయోధ్యలో శ్రీరామ మందిర నిర్మాణం, కాశీ కారిడార్, ఉజ్జయినిలో మహాకాల్ లోక్ వంటి ఆధ్యాత్మిక అభివృద్ధి కార్యక్రమాలు భారతీయ సంస్కృతి వైభవాన్ని ప్రపంచానికి చాటుతున్నాయని పేర్కొన్నారు.మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సాహెబ్ కలలుగన్న సమాన హక్కుల సమాజాన్ని నిర్మించాలనే సంకల్పంతోనే యూనిఫామ్ సివిల్ కోడ్ ఆలోచన రూపుదిద్దుకుందన్నారు. మండలి ఉపసభాపతి జకియా ఖాన్ మాట్లాడుతూ అటల్ మోడీ సుపరిపాలన యాత్రలకు,సభలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వస్తున్నా రని,వాజ్ పాయ్ తరహాలోనే మోడీ అన్ని వర్గాల వారి కోసం అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్నారన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్ మాట్లాడుతూ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రజాజీవితం, దేశభక్తి, ఆదర్శ రాజకీయ విలువలను స్మరించుకున్నారు. మాజీ ఆంధ్రప్రదేశ్ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన జీవితం, సేవలు, దేశాభివృద్ధికి చేసిన విశేష కృషిని తెలిపారు.20 సూత్రాల కమిటీ చైర్మన్ లంక దినకర్ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి అంత్యోదయ భావనను ఆదర్శంగా తీసుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత 11 సంవత్సరాలుగా దేశాన్ని సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్,రాయలసీమ జనసేన పార్టీ ఇంచార్జ్ రాందాస్ చౌదరి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు యువత

2లో

కనుమరుగవుతున్న ఆనాటి పెళ్ళి ముచ్చట్లు..పెళ్ళి భోజనాలు-వడియాలు ఎక్కడ..

విశాలాంధ్ర-పులివెందుల: పెళ్ళిలో భోజనాలంటే ఒక పెద్ద య్ఙంలా వుండేది, సరదాగానూ వుండేది. భోజనాలకి పిలుపుల దగ్గరనుంచి భోజనాలు కార్యక్రమం పూర్తి కావడం ఒక పెద్ద వేడుక. ఐదురోజుల పెళ్ళిలో చెప్పేదేముంది, పూట పూటా సంబరమే.. పెద్దపెద్ద మండువా లోగిళ్ళుండేవి. మండువాలో ఒక పక్క ఆకులేస్తే ఒక పాతిక మందికి భోజనానికి సరిపడేది. ఇలా నాలుగుపక్కలవేస్తే దగ్గరగా వొక వంద మంది ఒక సారి భోజనం చేయడానికి వీలుండేది. ఇలా వీలు లేక పోతే దొడ్డిలో ఒక పెద్ద పందిరివేసి దానిని గదులుగా కట్టి గాలి వెలుతురు కోసం మనిషి పై ఎత్తు నుంచి ఖాళీగా వదిలేసే వారు. అలా కట్టిన వాటిలో నేల చదును చేసి కళ్ళాపు జల్లి అలికిన మట్టి ఇంటిలా తయారు చేసేవారు. భోజనాలకి కూచోడానికి ఈతాకుగాని, తాటాకు చాపలుగాని వేసేవారు. కింద కూచుని భోజనం చేసేవారు. సాధారణంగా అరటి ఆకులు వుపయోగించే వారు. అత్యవసర పరిస్థితులలో అడ్డాకులు వాడేవారు. ఇక్కడ కూడా ఒకసారి వంద మంది పైగా ఒక సారి భోజనాలు చేసేందుకు సావకాశం ఉండేది. పంక్తులుగా ఆకులేసి, అందరూ కూచున్న తరవాత వడ్డన

ప్రారంభించేవారు. భోజనానికి, వడ్డనకి ఒక క్రమం ఉంది. నేటి ప్రోటోకోల్ లాగా! ముందు పప్పు, కూరలు, పచ్చళ్ళు, వూరగాయ, పిండివంటలు అన్నీ అయిన తరవాత అన్నం పెట్టేవారు. వడ్డన ప్రారంభించిన వెంటనే పెట్టినవి తినెయ్యకూడదు. అందరూ ఒక సారి తినడం మొదలు పెట్టాలి. వడ్డన అంతా పూర్తి అయినతరవాత గోవిందనామ స్మరణతో భోజనం ప్రారభమయ్యేది. అసలు సిసలు వడ్డన ఆ తరవాత ప్రారంభమయ్యేది,తినడం ప్రారంభించిన తరవాత. యువకులు యువతులు వడ్డన చేసేవారు. పంచకట్టి ఆపైన తువాలు మొలకి గట్టిగా బిగించేవారు యువకులు. యువతులు పమిట పూర్తిగా వేసుకుని ఆ కొంగు మొలలో దోపుకును వడ్డనకి ఉపక్రమించే వారు. వడ్డన సామానుల పేర్లే మరిచిపోతున్నారు,ఇప్పుడు. పులుసు వడ్డించడానికి వాడేపాత్రని గోకర్ణం అనేవారు. మొదటిది పప్పు, ఇది పట్టుకుని ఒకరు, నెయ్యి పట్టుకుని ఒకరూ బయలుదేరేవారు. పప్పు వేసే అతను పప్పండి, మీకండి, పప్పండి,పప్పండి,పప్పండి అని వడిగా అంటు కదిలేవాడు. వెనకాల వచ్చే నెయ్యి తెచ్చినతను నెయ్యండి, నెయ్యండి,నెయ్యండి అంటూ వేసుకుంటూ వెళ్ళేవాడు. ఈ మాటలు గబగబా అంటే మరొక అర్థం స్ఫురిస్తుంది. అని చూడండి. ఆ తరవాతది కూర. కూర తెచ్చినతను కూరండి, కూరండి, కూరండి అంటూ కావలసిన వాళ్ళకి వేసుకుంటూ వెళ్ళేవాడు. మధ్యలో అన్నం బుట్ట పట్టుకుని ఒకరు వచ్చేవారు. వేడిఅన్నం తాటాకు బుట్టలో పెట్టుకుని, బుట్ట చేతిమీద పెట్టుకుని, కాలకుండా బుట్ట కింద అరటాకు వేసుకుని ఒక హస్తంలాటి దానితో అన్నం వడ్డించేవారు. వీరు అన్నమండి తో ప్రారంభించి, మీకన్నమండి,మీకన్నమండి, మీకన్నమండి అంటూ సాగిపోయేవారు. మీకుంఅన్నమండి=మీకన్నమండి అయిపోయింది. ఈ మాటలన్నీ వడిగా అంటేనే ఆ అందం అర్థం స్ఫురిస్తాయి. పప్పుతో పులుసు వడ్డించేవారు. ఈ పులుసుని పులుసండి నుంచి పులసండి, పులసండి అనుకుంటూ వెళ్ళేవారు. పులసండి కి అర్థం పులవమని. ఈ మాటలని కొంతమంది యువకులు ఆటపట్టించడానికి కూడా

2లో

కేడీలపై చర్యలు తప్పవు!

-బోగస్ సర్టిఫికెట్ల పై విచారణ పూర్తి..
-విజిలెన్స్ కార్యాలయంలో నివేదిక..
అందగానే చర్యలు..
-విశాలాంధ్రకు ఉన్నతాధికారి సమాచారం

విశాలాంధ్ర- ఎర్రగుంట్ల : విద్యుత్ సబ్ స్టేషన్లలో తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ఉపాధి పొందిన వైనంపై ఆదివారం 'విశాలాంధ్ర' దినపత్రికలో 'సబ్ స్టేషన్లలో కేడీలు' అన్న శీర్షికన ప్రచురితమైన కథనంపై విద్యుత్ శాఖకు చెందిన ఓ ఉన్నతాధికారి స్పందించారు. పత్రికలో వచ్చిన కథనాన్ని ఉదయం పరిశీలించిన పిదప స్పందిస్తూ విజిలెన్స్ విచారణ పూర్తి అయిందని సంబంధిత నివేదిక తమ చేతికి అందగానే నకిలీ సర్టిఫికెట్లు సమర్పించి కాంట్రాక్టు ప్రాతిపదికన ఉద్యోగాలు పొందిన వారిపై తప్పక చర్యలు ఉంటాయని సదరు ఉన్నతాధికారి స్పష్టతనిచ్చారు. ఆ మేరకు ఆయన 'విశాలాంధ్ర'కు సమాచారం పంపారు. కాగా ఆదివారం నాటి కథనం విద్యుత్ శాఖలో ప్రకంపనలు సృష్టించింది. ప్రభుత్వ శాఖల అధికారులను సైతం ఆలోచింపజేసింది. అదే సమయంలో వీరికి సహకరించిన అధికారులు ఎవ్వరు? ఆ అధికారులకు వీరి పేర్లను సిఫార్సు చేసిన వైకాపా నేత లెవరన్న చర్చ ఊపందుకుంది. ఆదిలోనే తప్పుడు సర్టిఫికెట్లను అధికారులు

2లో

విలువల ప్రతీక వాజ్‌పేయి

మొదటి పేజీ తరువాయి

అధ్యక్షులు శ్రీరాం చిన్నబాబు, మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాలపల్లి శ్రీనివాసులు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతల సురేష్, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిషీధా రాజు, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా, శ్రీ శైలం దేవాలయం పాలకమండలి చైర్మన్ పోతిగుంట రమేష్ నాయుడు,మిట్టా వంశీ, గుడిసె దేవానంద్, బిజెపి నేతలు, కార్యకర్తలు, యువజన విభాగ ప్రతినిధులు, ప్రజలు, తదితరులు హాజరయ్యారు.

పెళ్ళి భోజనాలు–వడియాలు ఎక్కడ..

మొదటి పేజీ తరువాయి

వాడే వారు, గబగబా అంటూ. పప్పుతో కాకుండా పులుసు వేరేగా కలుపుకుని తినేవారు. అప్పుడు నంజుడుకి వుండటానికి వడియాలు, అప్పడాలు వేసేవారు. ఒక కొంటె యువకుడు పంక్తిలో ఒక తాతగారి దగ్గరకెళ్ళి తాతగారు వడియాలు కావాలా అని అడిగేవాడు. ఆయన కావాలంటే ఒక పెద్ద కేక వేసేవాడు! ఒరేయ్ సుబ్బన్నా! ఇక్కడ తాతగారికి వడియాలు కావాలి పట్రా అని. అంటే తాతగారికి పడుచుపెళ్ళాం కావాలంటున్నాడురా అని ఎద్దేవా అన్న మాట. నిజంగా ఇందులో పైకి ఏ విచిత్రమూ లేదు కాని అసలు కొంటె తనం వుంది. తాతగారు కొద్ది ఘటికుడైతే మరొకలా సాగేది. కావాలని వడియాలు తెచ్చినతరవాత ఇదేమిటి ఇవితెచ్చేవూ అనేవాడు. మీరేగా వడియాలుకావలన్నారని అనేవాడు, యువకుడు.అప్పుడు తాతగారు ఒర్నీ! వడియాలంటె పడుచుపెళ్ళాన్ని తెస్తావనుకున్నారా అనేవాడు. మరోలా కూడా సాగేది. ఏమిటీ అన్నారూ అనేవాడు, ముసలాయన. వడియాలుకావాలా అని మళ్ళీ అడిగేవాడు, యువకుడు. ఈ తాతగారు ఘటికుడు కనక వడియాలు నాకెందుకూ అనేవాడే కాని వద్దనేవాడు కాదు. తాతా! పెళ్ళిచేసుకుంటావా అంటే పిల్లనిచ్చేవాడెవడురా! అనేవారుకాని వద్దనేవారు కాదు!. అది ఒక సరదా.! వడియాలు నేనేమి చేసుకోనూ అనేవాడు. అంటే నమలడానికి పళ్ళు లేవనీ అర్థం, పడుచు పెళ్ళాంని నేనేమి చేసుకోనూ అని కూడా అర్థం వచ్చేది. పోనీ అప్పడాలు కావాలా అంటే, అప్పడాలు ఇప్పటిదాకా నాదగ్గరే వుండాలి, ఎక్కడుందో చూడునాయనా అనేవాడు. ఒకవేళ భార్య పక్కనుంటే అప్పడాలు పక్కనే వుందిగా అనేవాడు. ఇప్పుడర్థమైనదనుకుంటాను, అప్పడాలు (అప్పటిం ఆలు= అప్పటాలు, అప్పటియాలు, అప్పడాలు అనగా పాత భార్య) వడియాలు అనగా (వడింఆలు= వడియాలు వడి అనగా వేగం, విసురు అని అర్థాలు, అనగా పడుచు భార్య). ఒక్క మంచినీళ్ళు పోసేవారు మాత్రమే మాట్లాడకుండా ఖాళీ గ్లాసుల్లో మంచినీళ్ళుపోసేవారు. ఇక చివరిది పెరుగు, పెరుగు తెచ్చినవారు పెరుగండి నుంచి పెరగండి నుంచి వడిగా అనడంలో జరగండి దాకా వెళ్ళిపోయేది. అంటే ఇక తిన్నది చాలు లేవండి అన్న ట్లుగా.భోజనాల దగ్గరనుంచి అంతా ఒక సారి లేచేవారు, గోవింద నామ స్మరణ చేస్తూ. పంక్తి లో ఎవరేనా తినడంలో వెనక పడితే వారికోసం అందరూ వారి భోజనం పూర్తి అయ్యేదాకా కూచుని వుండేవారు. ఇది వారి పట్ల చూపే గౌరవం. మన వాళ్ళు భోజనాలలో కూడా ఇలాసరదా చూపేవారు. అలా సందడి సందడిగా భోజనాలు ముగిసేవి. ఇప్పుడు ప్లేట్లు పట్టుకుని క్యూలో నుంచుని కావల్సినవి వేసుకుని/వేయించుకుని కొండొకచో ఒంటి కాలిమీద నిలబడి/ ఎక్కడో ఒకచోట కూచుని భోజనం కానిచ్చేస్తున్నాం మరి.

కేడీలపై చర్యలు తప్పవు!

మొదటి పేజీ తరువాయి

తిరస్కరించి ఉంటే పరిస్థితి ఇంతవరకు వచ్చేది కాదన్న వాదన కూడా వినిపిస్తోంది. తప్పుడు పత్రాలు సమర్పించి ఉపాధి పొందడం నేరమని తెలిసి కూడా కొంతమంది ఆ మార్గంలోనే పయనించడం దురదృష్టకరమని యువత అభిప్రాయపడుతోంది. ప్రభుత్వం స్పందించి చర్యలకు ఉపక్రమించాలని డిమాండ్ చేస్తోంది. అలాగే తప్పుడు పత్రాలు స్వీకరించి ఉపాధి కల్పించిన సదరు అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

దొండ్ల వాగు, కామసముద్రంలో వైఎస్ఆర్సిపి గ్రామ కమిటీల కార్యక్రమం

విశాలాంధ్ర - లింగాల : దొండ్ల వాగు, కామసముద్రం గ్రామాలలో ఆదివారం నాడు వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో గ్రామ కమిటీల కార్యక్రమం నిర్వహించారు. పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయడం, కార్యకర్తలను సమన్వయం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలోమండల కన్వీనర్ బాబు రెడ్డి, పార్టీ రైతు విభాగ నియోజకవర్గ అధ్యక్షుడు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బూత్ కన్వీనర్ నాగేంద్ర నాథ్ రెడ్డి, అర్జువర్ శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు. దొండ్ల వాగు సర్పంచ్ రామ్మోహన్ రెడ్డి, కామసముద్రం మాజీ సర్పంచ్ మునీంద్రతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ కమిటీల ద్వారా ప్రజలకు పార్టీ కార్యక్రమాలు మరింత చేరువ చేయడంతో పాటు పార్టీ అధికారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు ఎన్నికైన గ్రామ కమిటీ సభ్యులకి శుభాకాంక్షలు తెలిపారు.

వైసీపీని బలోపేతం చేద్దాం

మళ్లీ జగనన్నని ముఖ్యమంత్రిగా చూద్దాం

గుమ్మల సాయికుమార్ రెడ్డి పిలుపు

విశాలాంధ్ర–చెన్నూరు : మండల వ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గట్టిగా కృషిచేసి రాబోవు 2029 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తెచ్చుకుని వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసేంతవరకు ఒక దీక్షతో పట్టుదలతో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కమలాపురం నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు గుమ్మల్ల సాయికుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం రెండవ సెగ్మెంట్ పరిధిలో పార్కు వీధిలో గ్రామస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గుమ్మల్ల సాయి కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి కమలాపురం నియోజకవర్గ ఇంచార్జ్ పోచం రెడ్డి నరేన్ రామాంజుల రెడ్డి, పిలుపుమేరకు చెన్నూరు రెండవ సెగ్మెంట్ పార్కు వీధి నందు గ్రామ

స్థాయి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పార్టీని పటిష్టం చేయడానికి గ్రామ స్థాయి నుంచే కమిటీలను ఏర్పాటు చేసుకుని ఆ దిశగా కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కమిటీల నిర్మాణ ప్రక్రియ అంతా కూడా ఇతర మండలాలకు,అలాగే జిల్లా కేంద్రాలకు కూడా ఒక రోల్ మోడల్ గా ఉండే విధంగా బల మైన ఒక టీం ను ఏర్పాటు చేసి కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామం లో పార్టీకి సంబంధించిన అభిమానులు, అలాగే చురుకైన కార్యకర్తలను గుర్తించి కమిటీల్లో చేర్చడం జరిగిందన్నారు. కమిటీల్లో ఉండే ప్రతి కార్యకర్త తమ శక్తి వంచన లేకుండా పార్టీ అభివృద్ధికి పని చేయడం జరుగుతుందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా పార్టీ అండదండగా ఉండడమే కాకుండా, వారికి ఒక భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపారు. పార్టీ కార్యకర్తలు జగనన్నను ముఖ్యమంత్రిగా చేసే వరకు అవిశ్రాంతంగా పనిచేయాలని అలాగే కమలాపురం నియోజకవర్గంలో పోచం రెడ్డి నరేన్ రామాంజుల రెడ్డి ఎమ్మెల్యేగా చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జగనన్న 2.0లో కార్యకర్తలే పరిపాలనలో కేంద్రబిందువుగా ఉంటారని, ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, రాబోయేది జగనన్న ప్రభుత్వమే అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 18 నెలల కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శిస్తూ, పార్టీ ఆదేశాల మేరకు పేదల పక్షాన పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్సిపి మండల కన్వీనర్ జి ఎన్ భాస్కర్ రెడ్డి, జడ్పీటిసి సభ్యులు ముదిరెడ్డి దిలీప్ రెడ్డి, ఆర్ వి ఎస్ ఆర్, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, దాదిరెడ్డి భాగ్యమ్మ, పార్టీ నాయకులు గుమ్మల మధుసూదన్ రెడ్డి, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, మైనార్టీ నాయకులు అన్వర్ భాష, టి ఎన్ చంద్ర రెడ్డి, కేశవరెడ్డి, వైసీపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మందకృష్ణ దృష్టికి వీర జవాన్ రాజేష్ సమస్యలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలం పరిధిలోనే తోట్లపల్లి పంచాయతీ పాపిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన కొడవటికంటి జానయ్య బాలమ్మ కుమారుడు కొడవటిగంటి రాజేష్ అతి చిన్న వయసులోనే ఆర్మీ ఉద్యోగంగా సాధించి2007 బ్యాచ్ ఐ టిబిపి జవాన్ గా విధులు నిర్వహిస్తూ గత సంవత్సరం చండీఛత్తీస్ గడ్ లోనే అంబూజ్ మడ్ ప్రాంతాల్లో మావోయిస్టులు అమర్చిన ఐఈడి పేలి వీర జవాన్ రాజేష్ ప్రాణాలు కోల్పోయిన సంవత్సరం పూర్తయిన ఇంతవరకు ప్రభుత్వం ఎలాంటి వారి కుటుంబానికి ఆర్థిక సాయం కానీ ప్రభుత్వం ఉద్యోగం గానీ కల్పించలేదని మాదిగ ఉద్యోగ సంఘం ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు,జోనేష్ జిల్లా పిచ్చుక బాబు కలిసి బ్రహ్మంగారిమఠం ఎం ఈ ఎఫ్ మండల అధ్యక్షులు కొడవటిగంటి గురవయ్య కలిసి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ హైదరాబాదులోనే ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల సాలవలలతో సత్కరించి అనంతరం ఇటీవలవీర జవాన్, ప్రాణాలు కోల్పోయిన రాజేష్ కుటుంబ సమస్యలను మందకృష్ణ మాదిగఆయన దృష్టికి తీసుకెళ్లడంతో సమస్యలను తీసుకెళ్లార ఈ సందర్భంగా ఆయననా జాతిబిడ్డ అమరవీరుడైన రాజేష్ కుటుంబానికి అండగా నిలబడి త్వరలో సమస్యలు పరిష్కరించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని దృష్టికి తీసుకెళ్లి ఈనెల 22వ తేదీన కడప జిల్లా పర్యటనలు భాగంగా రిజల్ట్స్ ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి తీసుకొని జిల్లాకు వస్తానన్నారు హామీ ఇచ్చారు అనంతరం హైదరాబాదులోనే నివాసం ఉంటున్న మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా మాదిగ ఉద్యోగాల సంఘం ఎంఈఎఫ్ నాయకులు ఆయనతో కలిసి వీర జవాన్ కోడవటికంటి రాజేష్ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లడంతో త్వరలో సమస్యలను పరిష్కరించేందుకు తను కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు అదేవిధంగా మండలంలో ఉన్న ఎస్సీలకు ఉద్యోగస్తులకు అండగా ఉంటానని వారికి హామీ ఇచ్చారుకార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ వీరి జోనేష్, కడప జిల్లా ఎమ్మార్పీఎస్అధ్యక్షులు, రాజా మాదిగ మైదుకూరు నియోజకవర్గ అధ్యక్షులు లక్కినేని బాబు ఉపాధ్యక్షులు సురేష్, సత్యాల బాలసుబ్బయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నేపల్లి గోపాల్ కోశాధికారి గజ్జల ప్రవీణ్ బ్రహ్మంగారిమఠంఎం ఈఎఫ్ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

నేడు సభాభవన్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ

ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి ఉ.10 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్

ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం.08562-244437

డీఆర్వో విశ్వేశ్వర నాయుడు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించు కోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నెంబర్ కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్వో కోరారు.

సభాభవన్‌లో పిజిఆర్ఎస్ నిర్వహణ

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును. "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

మహాధర్నాలు జయప్రదం చేయండి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్యకు వినతి

విశాలాంధ్ర -అట్లూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ) లు సుమారు 20వేల మంది పైబడి దశాబ్దాలకాలంగా వెట్టిచాకిరికి గురవుతూ అర్ధాకలితో అలమటిస్తున్న వీఆర్ఏ లను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తిస్తూ "పే స్కేల్" మంజూరు చేసి ప్రభుత్వం ఆదుకునేలా ఈనెల 16 వ తేదీ విజయవాడలో నగరంలోని మంగళగిరిలో ఉన్న సీసీఎల్ఏ చీఫ్ కమిషనర్ కార్యాలయం ఎదుట జరిగే వీఆర్ఏల మహా ధర్నాకు కు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై తమ మద్దతు తెలియజేయవలసిందిగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి. ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ప్రస్తుత సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య. ను ఆంధ్ర ప్రదేశ్ వీఆర్ఏ జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ నల్లిపోగు నాగేశం. రాష్ట్ర కార్యదర్శి కొమ్ముదీశ్వరయ్య గుజ్జుల ఈశ్వరయ్య కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్ఏ లు అందరూ కూడా ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ వర్గాలకు చెందిన అత్యంత పేదలైనని వారి యొక్క కుటుంబాల అభివృద్ధి కోసం వారి సంక్షేమం దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం చరువ చూపాలని అదేవిధంగా సంక్షేమ విషయంలో ఎక్కడా రాజీ పడొద్దు అని చెప్పేటటువంటి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వీఆర్ఏల సంక్షేమం వైపు ఎందుకు ముగ్గ చూపడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 16వ తేదీ జరిగే "మహధర్నా" కు రాష్ట్రంలోని విఆర్ఏ లు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఐక్యతను చాటాలని తద్వారా సమస్యల పరిష్కారాలకు మార్గం సుగుమం అవుతుందని వారు ఆకాంక్షించారు. ధర్నాలి కార్యక్రమం కు హాజరు కావలసిందిగా కరపత్రం అందిస్తున్న ఏపీ వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ నల్లిపోగు నాగేశం. రాష్ట్ర కార్యదర్శి కొమ్మద్ది ఈశ్వరయ్య.

ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించడమే

కూటమి ప్రభుత్వం లక్ష్యం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యం అని మాజీ డిసిసి బ్యాంకు డైరెక్టర్ పోలీస్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన పాలెం గొల్లపల్లి పంచాయతీలోని చిన్నపోతులపల్లి, ఎగువపల్లి, నడింపల్లి, గ్రామాలలో టిడిపి పార్టీ బలోపేత కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి సంక్షేమ పథకాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి తెలియపరచి టీడీపీ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయడం, స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం చేయడమే లక్ష్యమన్నారు. గ్రామ స్థాయిలో ఉన్న ప్రతీ సమస్యను తెలుసుకుని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఆయన సోదరులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డిల సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర నాయుడు, డ్యామ్ చైర్మన్ శివగోపాల్ నాయుడు, శివమల్లి నాయుడు, మహేష్, రవీంద్ర, డీలర్ ఆంజనేయులు, చలపతి, మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీ ఆరీఫ్, ఆసుపత్రి కమిటీ సభ్యులు వెంకట్రామ రాజు, బీసీ నాయకులు భాస్కర్, మాజీ ఎంపీటీసీ రాజేంద్ర రెడ్డి, సాదుల్లా, దండే శ్రీను, సుధాకర్ యాదవ్, రామకృష్ణ, రవి ఆచారి, గోర, ముక్తార్ అహ్మద్, నస్రుద్దీన్, ధర్మారెడ్డి, గురుమూర్తి, వెంకటేష్, రామయ్య, పవన్, తదితరులు పాల్గొన్నారు.

భూమి విషయంలో ఘర్షణ కేసు నమోదు

విశాలాంధ్ర-ముద్దనూరు : మండల పరిధిలోని మంగపట్నం గ్రామంలో భూమి విషయంలో ఘర్షణ పడిన వారి మీద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మైనుద్దీన్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం నాగరాజు నాయుడు అనే అతను అదే గ్రామానికి చెందిన నాగేంద్ర నాయుడు ఇద్దరికి గత కొన్ని జరురుగుతున్నాయని కాగా శనివారం ఇద్దరు కుటుంబ సభ్యులు ఘర్షణ జరిగి గాయాలు కావడంతో ఇరు వర్గాల మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 15న సోమవారం ఉదయం 10 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటితో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా మీ కోసం వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, వారి యొక్క అర్జీల నమోదు, నమోదైన అర్జీల యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్ను సంప్రదించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-చింతకొమ్మదిన్నె : ఆర్ట్ ఆఫ్ లివింగ్ సోర్స్ టీం ఆదివారం బృందా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. పెద్దలకు సేవ చేయడం దైవంతో సమానమని శ్రీ శ్రీ గురూజీ వారు అడుగుజాడల్లో నడుస్తూ వృద్ధులు జ్ఞానం చేయడం ద్వారా మంచి ఆరోగ్యం ఆనందకరంగా ఉంటుందని టీమ్ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు పద్మావతి నరసింహారెడ్డి, ఓబులేసు, వెంకట్, నారాయణ, జయ రాణి, గోపాల్ రాణి, బృందా అధ్యక్షులు అట్లూరు బాలసుబ్బయ్య సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ చరిత్రలో వాజపేయి

గొప్ప రాజనీతిజ్ఞుడు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : దేశ రాజకీయ చరిత్రలో వాజపేయి గొప్ప రాజనీతిజ్ఞుడు అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ కొనియాడారు. భారతరత్న మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజపేయి శత జయంతి సందర్భంగా అటల్ మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా మదనపల్లిలో జరిగిన బహిరంగసభలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామ్ కు పుష్ప గుచ్ఛం అందజేసి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాధారణ పేద కుటుంబంలో జన్మించిన వాజపేయి దేశ ప్రధానిగా ఎదిగి ప్రపంచ దేశాల సరసన మన దేశాన్ని సగర్వంగా నిలిపారన్నారు.నైతిక విలువలతో రాజకీయాలు చేసి నేతలకు సైతం దశ దిశ నేర్పిన రాజకీయ దురంధరుడుగా ఖ్యాతి గాంచారన్నారు. అట్టడుగు వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారన్నారు. అగ్రదేశాలు మనదేశం వైపు కన్నెత్తి చూడకుండా వాజపేయి అణ్వస్త్రాలను తయారు చేయించిన ధీశాలి అన్నారు.చిన్న అవినీతి మరక లేకుండా ప్రజల పక్షాన నిలిచారన్నారు.

ప్రజలకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండల కేంద్రంలోని 1, 4 వార్డులలో ఆదివారం సిపిఐ బృందం నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, సిపిఐ మండల కార్యదర్శి కే ఓబులేసులు పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిద్దిగాళ్ల శ్రీనివాసులు మాట్లాడుతు పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టు పాత నియోజకవర్గ కేంద్రం అయినప్పటికీ అభివృద్ధి ఏమాత్రం జరగలేదని ఇందుకు నిదర్శనం గత 20 సంవత్సరాల క్రితం వేంపల్లి రోడ్డు నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల కడప రోడ్డు వరకు మట్టి తో బైపాస్ రోడ్డు వేశారు. కానీ వర్షానికి పెద్ద పెద్ద గుంతలు లాగా మారి ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఉన్న బైపాస్ రోడ్డుకు సీసీ రోడ్డుగా మంజూరు చేయాలని, అలాగే లాలా స్ట్రీట్‌లో డ్రైనేజీ కాలువలు లేక ఇళ్ళ ముందే మురికి నీరు చేరి తద్వారా దోమలతో పిల్లలు పెద్దలు జ్వరాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అండర్ డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, సీసీ రోడ్లు ప్రతి ఇంటికి తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కే ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

బిల్లా ఒపోస్ పెయింట్ షాప్ ప్రారంభించిన మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని టీడీపీ కార్యకర్త కుర్ర సునీల యాదవ్ ఆహ్వానం మేరకు బిల్లా ఒపోస్ పెయింట్ షాపును రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి స్థానిక లక్కిరెడ్డిపల్లి మార్కెట్ చైర్మన్ షఫీ నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కుర్ర సునీల్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి పూలబొకేతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన పూజలు నిర్వహించి భవిష్యత్‌లో పెయింట్ షాపు మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లాలని కుర్ర సునీల్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ షఫీ నాయక్, క్లాస్ వన్ కాంట్రాక్టర్ యాగంటి పాపయ్య, మద్దిరేవుల సింగిల్ విండో ప్రెసిడెంట్ దేవానంద రెడ్డి, సిద్ధక వెంకట్రామిరెడ్డి, కావలి ఆంజనేయులు, జనార్ధన్ రెడ్డి, మసూద్, శ్రీనివాసులు, రామచంద్ర, పక్కీరయ్య, అహ్మద్, రిజ్వాన్, సుబ్బయ్య, వెంకటేష్, పవన్, భాస్కర్, రామాంజనేయులు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ కొని ఇద్దరికి గాయాలు

విశాలాంధ్ర-ముద్దనూరు : స్థానిక పోలీస్ స్టేషన్ దగ్గర రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొని ఇద్దరికి గాయాలు అయినా ఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆరవేటి పల్లె గ్రామం నుండి అరటిపళ్ళు తీసుకొని స్కూటీ లో వస్తుండగా ఎదురుగ పల్సర్ వాహనంలో అధిక వేగం వచ్చి ఢీ కొని ఇద్దరికి గాయాలు కావడంతో ప్రొద్దటూరు ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

హిందూ సమ్మేళనంలో భువన విద్యాలయ విద్యార్థులు

విశాలాంధ్ర- పీలేరు :హిందూ సమ్మేళనంలో సాంస్కృతిక కార్యక్రమాల్లో భువన విద్యాలయ విద్యార్థులు పాల్గొన్నారు. సాక్షత్తు శ్రీవారు ప్రత్యేక్షమయ్యే విధంగాభువన విద్యాలయవిద్యార్థులుఅలరించారు.హిందూ సంప్రదాయం అంటే హిందూ మతంలోని ఆచారాలు, నమ్మకాలు, విభిన్న సంస్కృతులను ఇది ధర్మం, కర్మ, మోక్షం వంటి సిద్ధాంతాలపై భక్తి, పూజ,యజ్ఞం వంట అనేకఆచారాలనుకలిగిఉన్నటువంటి .హిందూ సంప్రదాయలు కండ్లకు ఉట్టి పడే విధంగా అలరించారు.హిందూ సంప్రదాయంలో అనేక దేవతలు విష్ణువు, శివుడు, శక్తి దుర్గా, పార్వతి, లక్ష్మి, సరస్వతి ముఖ్య వారన్నారని భువన విద్యార్థులు చూపించారు.

8 మంది జూదరుల అరెస్టు

విశాలాంధ్ర-పెద్దతిప్పసముద్రం: ఎనిమిది మంది జూదుల అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 3100 రూపాయలు తో పాటు ఐదు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పరమేష్ నాయక్ తెలిపాడు. మండలంలోని రాపూరి వాండ్లపల్లి చెరువు వద్ద కంపచెట్లలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో సిబ్బందితో దాడి చేసి జూదరులపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపాడు.

నెహ్రూ పార్క్ అభివృద్ధి..ఆరోగ్యకరమైన వాతావరణం:మేయర్ పాక సురేష్ కుమార్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర వాసులకు ఉపశమనాన్ని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నెహ్రూ పార్క్ ఉపయోగపడుతోందని కడప నగర మేయర్ పాక సురేష్ అభిప్రాయపడ్డారు. ఆదివారం కడప మునిసిపల్ కార్పొరేషన్ అధికారులతో కలిసి సందర్శించారు. మార్నింగ్ విజిట్లో భాగంగా పార్క్ పరిసరాలను, వాకింగ్ ట్రాక్, పచ్చదనం, మౌలిక సదుపాయాల పరిస్థితిని మేయర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పార్క్ నిత్యం వాకింగ్‌కు వచ్చే వారు, యోగా చేసే వారు మేయర్ ని కలిసి తమ సమస్యలను వివరించారు. పార్క్ లో మౌలిక సదుపాయాలు మెరుగుపడాలని, మరింత అభివృద్ధి జరగాలని వారు కోరారు. ప్రజల అభిప్రాయాలను గమనించిన మేయర్, నెహ్రూ పార్క్ ను నగరానికి గర్వకారణంగా తీర్చిదిద్దాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. అనంతరం సంబంధిత మునిసిపల్ అధికారులను అక్కడికక్కడే పిలిపించిన మేయర్, ఇప్పటికే నెహ్రూ పార్క్ అభివృద్ధికి శాంక్షన్ పొందిన రూ.75 లక్షల నిధులతో వెంటనే టెండర్ ప్రక్రియ చేపట్టి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. టెండర్ ప్రక్రియకు కొంత సమయం పట్టే అవకాశం ఉన్నందున, ప్రజలకు ఇబ్బందులు లేకుండా తాత్కాలికంగా అవసరమైన చిన్నచిన్న అభివృద్ధి పనులు, పార్క్ పరిశుభ్రత, లైటింగ్, అలాగే త్రాగునీటి సదుపాయంను రెండు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా,

పార్క్ మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు దాతలు ముందుకు వచ్చి బెంచీల ఏర్పాటు, సాంస్కృతిక విలువలు ప్రతిబింబించే విధంగా ఘంటసాల విగ్రహం ఏర్పాటు అంశాలపై చర్చించాలని మేయర్ సూచించారు. ఈ విషయంలో అక్కడ ఉన్న డాక్టర్లు, పట్టణ ప్రముఖులతో సంప్రదించి ముందడుగు వేయాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ ధనలక్ష్మి,. డిఈ దిల్షాద్, ఏఈ. శ్రీకాంత్‌లు పాల్గొని, వెంటనే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ మార్నింగ్ విజిట్ బాలస్వామి రెడ్డి, పులి సునీల్ కుమార్, జయచంద్ర రెడ్డి, గుంటీ నాగేంద్ర, మునిశేఖర్, ఫైజల్ తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో లక్ష రూపాయలు ఆస్తి నష్టం

విశాలాంధ్ర-పెద్దతిప్పసముద్రం: అగ్ని ప్రమాదంలో లక్ష రూపాయలు ఆస్తి నష్టం జరిగిన సంఘటన మండలంలో ఆదివారం జరిగింది. పెద్దతిప్ప సముద్రం మండలం పట్టెం వాండ్లపల్లి పంచాయతీ గొల్లపల్లి కి చెందిన నరసింహులు వ్యవసాయ కూలీలుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తను ఉంటున్న ఇంటిలో షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో ఇంట్లోని విలువైన వస్తువులతో పాటు బియ్యం, బట్టలు మొదలైనవి అగ్నికి దగ్ధమయ్యాయి. లక్ష ఆస్తి నష్టం వచ్చినట్లు బాధితుడు తెలిపాడు. ప్రభుత్వ స్పందించి ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

గండబోయినపల్లి టోల్ ప్లాజా భారీ టోల్ వసూళ్లపై మిథున్ రెడ్డి ఫిర్యాదు

విశాలాంధ్ర- గుర్రంకొండ :గండబోయినపల్లి టోల్ ప్లాజా భారీ టోల్ వసూళ్ల పై నేషనల్ హైవే అథారిటీ కి రాజంపేట పార్లమెంట్ సభ్యులు వెంకట మిథున్ రెడ్డి న్యూఢిల్లీలోని భారత ప్రభుత్వం నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా కార్యదర్శికి నెల 7వ తేదీన లేఖ రాసినట్లు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కేఎస్ ఆఘా మోహియుద్దీన్ శనివారం సాయంత్రం 5గంటలకు తెలిపారు. ఈ లేఖలో ఎంపి వెంకట మిథున్ రెడ్డి ప్రస్తావిస్తూ..రాజంపేట నియోజకవర్గ పరిధిలోని అన్నమయ్య జిల్లా కలికిరి సమీపంలో గత ఆరు నెలల క్రితం ఏర్పాటు చేసిన గండబోయినపల్లి టోల్ ప్లాజా వద్ద స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలన్నారు. ఆదేశాలు జారీ చేయాలని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా కార్యదర్శి కి ఎంపీ వెంకట మిథున్ రెడ్డికి లేఖలో పేర్కొన్నారు. గండబోయినపల్లి టోల్ ప్లాజా సమస్యల పై కి ఈ నెల 7న లేఖ రాసి పరిష్కరించాలని కోరిన ఎంపీ వెంకట మిథున్ రెడ్డి కి వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కేఎస్ ఆఘా మోహియుద్దీన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మనసు ప్రశాంతతకు ధ్యానం ఎంతో అవసరం

విశాలాంధ్ర- మదనపల్లె :మనసు ప్రశాంతకు, ఆరోగ్యానికి, ఒత్తిడిని అధిగమించేందుకు ధ్యానం ఎంతో అవసరమని ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ క్రాంతి తెలిపారు. ఆదివారం స్థానిక కన్యాకాపరమేశ్వరి ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గురుదేవ్ రవిశంకర్ స్థాపించిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఇందులో మెడిటేషన్ కార్యక్రమం చాలా ముఖ్యమైందని తెలిపారు. ఇందులో చేపట్టే సుదర్శన క్రియ మనిషి జీవితంలో ఎంతో మార్పు తీసుకొస్తోందని, మానసిక ఒత్తిడి ని అధిగమించి ప్రశాంతకరమైన జీవితం గడిపేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటోందన్నారు. ఈ నెల 21న ప్రపంచ మెడిటేషన్ డే సందర్భంగా గురుదేవ్ రవిశంకర్ యునైటెడ్ కింగ్‌డమ్ నుంచి మెడిటేషన్ లో పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో 180 దేశాల నుంచి సుమారు 800 కోట్ల మంది వర్చువల్ విధానంలో పాల్గొంటున్నట్లు తెలిపారు. కావున ప్రతిఒక్కరూ 21 వ తేది రాత్రి 8:30 గంటలకు యూట్యూబ్ లో గురుదేవ్ రవిశంకర్ ఛానల్ కు లాగిన్ అయ్యి లోకంతో పాటు మనమూ ధ్యానంలో మమేకం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మదనపల్లె ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు, ఆర్ట్ ఆఫ్ లొవింగ్ అపెక్స్ మెంబర్ ఓంప్రకాష్ పాల్గొన్నారు.

10వ తరగతి విద్యార్థులకు మోడల్ క్వశ్చన్ పేపర్స్ పంపిణీ

విశాలాంధ్ర- గుర్రంకొండ :స్థానిక బాలికల గురుకుల పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు మోడల్ క్వశ్చన్ పేపర్స్ పంపిణీ చేశారు.రిడో స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నోబెల్ టీచర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు త్రినాథ్ మాట్లాడుతూ పదవ తరగతి యొక్క ప్రాముఖ్యత పదవ తరగతిలో తీసుకోవలసినటువంటి జాగ్రత్తలు చదువుపై శ్రద్ధ ,ఏఖాగ్రత, తపన మరియు అంకితభావం మీరు అనుకున్న స్థాయికి చేరుస్తాయి అని విద్యార్థులకు సూచనలు. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తు కోరి వారిపై అభిమానంతో రెండో సేవా సంస్థ వారు 47 మంది విద్యార్థులకు మొత్తం 329 పుస్తకాలు ఇవ్వడం మాకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ మోడల్ క్వశ్చన్ పేపర్స్ పిల్లలకు చాలా ఉపయోగపడతాయి అన్నారు.. అలాగే విద్యార్థులకు మోటివేషన్ క్లాసెస్ కూడా నిర్వహణ చేయవలెనని రిడో సేవా సంస్థ వారిని విజ్ఞప్తి చేశారు. అనంతరం రిడో స్వచ్ఛంద సేవా సంస్థ

ప్రధాన కార్యదర్శి ఐలా ఈశ్వరయ్య మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచి పేరు తెచ్చుకోవాలని, అలా మంచి పేరు తెచ్చుకోవాలంటే దురల వాట్లకు మరియు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మీరు మంచిగా ఉండటం వలన మీకు మంచి పేరు రావడంతో పాటు మీ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మీ గ్రామానికి కూడా మంచి పేరు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి విద్యార్థులందరూ మంచిగా ఉండడం మంచి ఆలోచించడం మంచి చెప్పడం మంచి వినడం మంచిగా పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పేతురులు పాల్గొన్నారు.

బేపారి జాకీర్ అహమ్మద్ కుమార్తె నిఖా వేడుకలో ప్రముఖులు

విశాలాంధ్ర-పొద్దుటూరు: స్థానిక ఎర్రగుంట్ల బైపాస్ రోడ్డులోని బి.ఎం.ఎం ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర వక్ఫ్ బోర్డు సభ్యులు బేపారి జాకీర్ అహమ్మద్ కుమార్తె నిఖా వేడుకలలో రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్, ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మెన్ అబ్దుల్ అజీజ్, ఉర్దూ అకాడమీ ఛైర్మెన్ ఫారూఖ్ శిబ్లి, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సీఎం సురేష్ నాయుడు, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

పీలేరు రెవెన్యూ డివిజన్ ఏపీ సర్వేయర్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడిగా రమేష్ బాబు

విశాలాంధ్ర- పీలేరు : ఆంధ్రప్రదేశ్ సర్వేయర్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన పీలేరు రెవిన్యూ డివిజన్ సర్వేయర్స్ కు ఎంప్లాయిస్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయం నందు పీలేరు మండల సర్వేయర్ రెడ్డిశేఖర్ , సంబేపల్లి మండల సర్వేయర్ హరికృష్ణ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన కార్యక్ర ˇమానికి ఎన్నికల నిర్వహణాధికారిగా మద ˇనపల్లి డివిజన్ మాజీ ఎంప్లాయిస్ అసోసి యేషన్ అధ్యక్షులు చక్రపాణి నాయుడు ఎన్నికల నిర్వహణ అధికారిగా వ్యవ హరించి నూతన పీలేరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని పీలేరు, కె.వి పల్లి, కలకడ, గుర్రంకొండ, వాల్మీకిపురం, కలికిరి, సదుం, సోమల మండలాలలో పనిచేసే సర్వే యర్స్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది పీలేరు రెవెన్యూ డివిజన్ అధ్యక్షులుగా సి రమేష్ బాబు, ఉపాధ్యక్షులుగా, ఎన్ హర్షద్ అయూబ్

ఖాన్, సెక్రటరీ గా జి. శరత్ కుమార్, జాయింట్ సెక్రటరీ గా సి. అన్న పూర్ణ, కోశాధికారిగా బి.విజయ్ కుమార్ నాయక్ , కార్యవర్గం సభ్యులుగా జి మీనా, ఎం మనోజ్ కుమార్, ఎస్ పవన్, పి పవన్ కుమార్, బి అనిల్ కుమార్ రెడ్డి, కే గోపిలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ పీలేరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఎంప్లాయిస్ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉద్యోగస్తుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

స్నేహాలయ నిరాశ్రయుల వసతి గృహంలో అన్నదానం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప నగరం చిన్నముసల్ రెడ్డిపల్లె (సి.ఎం.ఆర్.పల్లి) నివాసి దన్నాని వెంకట సుబ్బయ్య మొదటి వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆయన ప్రథమ కుమారుడు, రిటైర్డ్ డి.ఎస్పీ దన్నాని వెంకట కిషోర్ ఆధ్వర్యంలో ప్రకాష్ నగర్ లోని స్నేహాలయ నిరాశ్రయుల వసతి గృహంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుభకార్యాలు, జన్మదిన వేడుకలు, పెళ్లిరోజులు తదితర వాటికి డబ్బులు దుబారగా ఖర్చు చేయకుండా నిరాదారణకు గురైన వృద్ధులకు, నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అన్నదానం అంటే ఆహారాన్ని దానం చేయడమని, ఇది అన్ని దానాల కన్నా గొప్పదని, దీనిని మహా దానంగా భావిస్తారన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు. ఇది తీసుకోవడం ద్వార వారు సంతృప్తి పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో దివంగత దన్నాని వెంకటసుబ్బయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రార్ధన మందిరాన్ని ప్రారంభించిన పుత్తా..

విశాలాంధ్ర -ఎర్రగుంట్ల : కమలాపురం నగర పంచాయతీ పరిధి పడమటి వీధి టిటిడి కళ్యాణ మండపం సమీపంలో ఆదివారం ఓం శాంతి ప్రార్ధన మందిరాన్ని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, శాసనమండలి మాజీ సభ్యులు పుత్తా నరసింహారెడ్డి ప్రారంభించారు. అనంతరం టీటీడీ కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఓం శాంతి ప్రార్ధన మందిర నిర్మాణానికి అవసరమైన స్థలం ఇచ్చిన దాత దివాకర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులకు ఓంశాంతి ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. మందిరాన్ని ఆసక్తిగా పరిశీలించిన పుత్తా అన్ని రకాల వసతులతో సౌకర్యవంతంగా నాణ్యతా ప్రమాణాలతో నిర్మించారని కితాబిచ్చారు.సందర్భంగా పుత్తా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈకాలం యువతకి ఆదర్శం : లింగాల ఎస్ఐ డి. జగదీశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర - లింగాల : అనేక ప్రభుత్వ శాఖల్లో సేవలందించి, తన లక్ష్యాన్ని సాధించిన ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి జీవితం నేటి యువతకు గొప్ప ప్రేరణగా నిలుస్తోంది. డి. జగదీశ్వర్ రెడ్డి స్వస్థలం అనంతపురం పట్టణం. ఆయన తండ్రి పరమేశ్వర్ రెడ్డి ప్రైవేట్ టీచర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని నడిపేవారు ఆయన తన కుమారునికి ఎల్లప్పుడూ మార్గదర్శకుడిగా, ప్రేరణగా నిలిచారు. చిన్ననాటి నుంచే పోలీస్ అవ్వాలన్న ఆశయంతో ముందుకు సాగిన జగదీశ్వర్ రెడ్డి పులివెందులలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఈఈఈ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. ఆయన ఇంజనీరింగ్ అనంతరం కొంతకాలం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేసిన ఆయన, 2016లో హైదరాబాదుకు వెళ్లి గ్రూప్స్ పరీక్షలకు సన్నద్ధమయ్యారు. 2018లో రైల్వే శాఖలో ట్రైన్ మేనేజర్‌గా, సీనియర్ కమర్షియల్ టికెట్ క్లర్క్‌గా ఎంపికై 2020 వరకు రైల్వేలో సేవలందించారు. అనంతరం ఏపీపీఎస్సీ ద్వారా రెవెన్యూ శాఖలో బెలకుప్పలో రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేశారు. 2022లో ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన పోలీస్ ఎస్ఐ నోటిఫికేషన్‌లో ఉత్తీర్ణత సాధించి ఎస్సైగా ఎంపికైన జగదీశ్వర్ రెడ్డి, ప్రస్తుతం లింగాల మండల నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పోలీస్ అవ్వాలన్నది నా జీవిత లక్ష్యం. ఆ లక్ష్యాన్ని సాధించడానికి నా తండ్రి పరమేశ్వర్ రెడ్డి నిత్యం నాకు ప్రేరణగా నిలిచారు" అని తెలిపారు. మండలంలో శాంతిభద్రతలు కాపాడటమే తన ప్రధాన కర్తవ్యమని తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని తాము అనుసరిస్తామన్నారు. అదే సమయంలో ఎలాంటి అ వాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అందరూ సఖ్యతతో మెలగాలని, లా అండ్ ఆర్డర్ విషయంలో ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. మహిళలు, బాలబాలికల రక్షణకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, వారి జోలికి ఎవరైనా వెళ్లినా ఇబ్బందులకు గురిచేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించా లని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. అలాగే సోషల్ మీడియాలో పెరుగుతున్న సైబర్ నేరాలపై మహిళలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అంకితభావం, పట్టుదల, నిరంతర కృషితో చిన్న వయసులోనే ఇన్ని లక్ష్యాలను చేరుకున్న ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి ప్రయాణం నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

కడప ఇస్కాన్ ఆలయంలో ప్రత్యేక హోమం

విశాలాంధ్ర-కడప వైవీయూ : కడప నగరం భాగ్యనగర్ కాలనీలోని ఇస్కాన్ ఆలయంలో లోకకళ్యాణం కోసం ప్రత్యేక హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్)కు చెందిన రూపేశ్వర్ చైతన్య ప్రభు, మాధవ దర్శన్ దాస్‌లు విచ్చేసి కృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామిజీలు కృష్ణ తత్వాన్ని బోధించారు. అనంతరం విదేశీ భక్తులు హోమంలో పాల్గొని కృష్ణ తత్వాన్ని చాటిచెప్పారు. విదేశీయులైన స్పష్టంగా మంత్రచారణలు చేస్తూ పూజలు నిర్వహించడం పట్ల స్థానిక భక్తులు విస్మయం చెందారు. పూజలు, హెూమం నిర్వహించే విధానాలను చూసి ముగ్దులయ్యారు. కార్యక్రమంలో నిర్వాహకులు శివ, బాలాజీ, గురుప్రసాద్ (చిట్టి), సాయి కృష్ణ హైస్కూల్ కరస్పాండెంట్ ఆదినారాయణ రెడ్డి, వైద్యులు రామ్మోహన్ రెడ్డి, కిషోర్ కుమార్ భక్తులు పాల్గొన్నారు.

"బాల విహార్"లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర-కడప వైవీయూ : కడప నగరం సాయిపేటలోని 8వ వార్డు ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆకాశవాణి కడప కేంద్రం నిర్వహించిన "బాలవిహార్" కార్యక్రమంలో ప్రత్యేక ప్రదర్శన ఇచ్చి మన్ననలు పొందారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు దాది నాగరాజు విద్యార్థులే వ్యాఖ్యాతలుగా వ్యవహరిస్తూ, నీతి కథలు, దేశ నాయకుల స్ఫూర్తిగాథలు, దేశ భక్తి గేయాలు, వేమన శతకాలు, సుమతి శతకాలు, నవ్వులు పూయించే జోక్స్, సామెతలు ఇలా వివిధ రకాల కార్యక్రమాలతో అలరించారు. విద్యార్థులు మాట్లాడుతూ ఆకాశవాణి కడప కేంద్రాన్ని సందర్శించడం మాకు ఎంతో సంతృప్తిగా ఉందని, బాల విహార్ కార్యక్రమంలో పాల్గొనడంఆనందంగాఉందన్నారు.

కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆలయానికి
13 కేజీల, 992 గ్రాముల వెండి మకర తోరణం

విశాలాంధ్ర- బ్రహ్మంగారిమఠం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీర బ్రహ్మేంద్ర స్వాములవారి ఆలయంలో సమీపంలో ఉన్న శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి భక్తురాలు ఆలయానికి వెండిమకర తోరణాన్ని ప్రకాశం జిల్లా చిన్నపవని గ్రామం లింగసముద్రం మండలం వేళ్ళ బ్రహ్మానాయుడు ఆయన ధర్మపత్ని హిమబిందు శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆలయానికి వెండి తోరణం 13 కేజీల 992 గ్రాముల వెండిని తోరణం రూపంలో అమ్మవారికి సమర్పించారు. వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారికి అందజేశారు. వారికి ఆలయ మేనేజర్ ప్రత్యేక పూజలు కార్యక్రమాలు చేపట్టి తీర్థప్రసాదాలు అందజేసి శాలువ పూలమాలతో సత్కరించారు. ఆలయ దివంగత మఠాధిపతులు చిన్న కుమారుడు దత్తాత్రేయ స్వామితో కలిసి బ్రహ్మంగారి ఆలయ వేద పండితులు శ్రీ ఇడమకంటి జనార్ధన్ ఆచార్యులు, ఆలయ అర్చకులు, పూజారులు, ప్రత్యేక పూజలు చేపట్టి అమ్మవారు వెండిమకర తోరణాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు, ఆలయ పూజారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రీ యూనియన్ కార్యక్రమం

విశాలాంధ్ర-బి.కోడూరు : 40 సంవత్సరాల క్రితం గవర్నమెంట్ జూనియర్ కాలేజీ పోరుమామిళ్లలో పదవ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థులు ఆదివారండిసెంబర్ 14వ తేదీన తాము చదివిన కాలేజీ ఆవరణలో రీ యూనియన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమానికి తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు శ్యామసుందర్ సుఖవనం అబ్బిరెడ్డి గంగిరెడ్డిని ఆహ్వానించి సన్మానం చేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ర్యాలీగా కాలేజీ చేరుకున్నారు తదనంతరం సమావేశంలో ఉపాధ్యాయులు ప్రసంగించారు విద్యార్థినీ విద్యార్థుల ప్రసంగాలు అలనాటి స్మృతులను నెమరు వేసుకుంటూ అహ్లాదకరంగా కొనసాగింది. కార్యక్రమంలో జ్ఞాపికలు అందజేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. కార్యక్రమాన్ని చెన్నయ్య, చెన్నారెడ్డి, నాగేంద్రారెడ్డి సంఘ శీను, గురవయ్య, గౌస్ పేరు కృష్ణ మూర్తి నాగరాజు ఎంసీ రమణ అనసూయ దేవి మొదలగు మిత్రులు ఎంతో సంతోషంతో నిర్వహించారు. మధ్యాహ్నం మిత్రులందరికీ కలసి భోజనం చేయడానికి ఏర్పాటు చేయడం జరిగింది సాయంత్రం వరకు సాగిన కార్యక్రమంలో ఆటలు పాటలు అలరించాయి.

చిట్టి బోయిన సుబ్బరాయుడును సత్కరించిన శ్రీనివాసులు రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టిబోయిన సుబ్బారాయుడుకు ఆదివారం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి అభినందనలు. తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చిట్టిబోయిన సుబ్బారాయుడు కడప నగరంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి సుబ్బారాయుడు ని శాలువాతో సత్కరించారు. నూతన పదవిలో ఆయన విజయవంతంగా రాణించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సుబ్బరాయుడు మాట్లాడుతూ. నాపై నమ్మకం ఉంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, జిల్లా అధ్యక్షులు పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ నివాసులు రెడ్డి, ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రెడ్డప్ప గారి మాధవి రెడ్డి కి కృతజ్ఞుడనై అంకిత భావంతో తెలుగుదేశం పార్టీ కొరకు అహర్నిశలు నా వంతు కృషి చేస్తానని తెలిపారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని ఆయన తెలిపారు.

ఘనంగా ఉపాధ్యాయుల క్రీడాసంబరం

విశాలాంధ్ర-మదనపల్లె : మండల స్థాయి ఉపాధ్యాయుల క్రీడా సంబరం ఆదివారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు పాత్ర క్రియాశీలకమని కొనియాడారు. విద్యతోపాటు క్రీడలల్లో విద్యార్థులను ప్రోత్సహించాలంటే ఉపాధ్యాయులు సైతం క్రీడల్లో అవగాహన కలిగి ఉండాలన్నారు. అందుకు ఉపాధ్యాయ క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ క్రీడలను మహిళా, పురుష ఉపాధ్యాయులకు విడివిడిగా నిర్వహిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా క్రికెట్ బ్యాట్ చేతబట్టి చక్కని షాట్లతో అలరించారు. అదేవిధంగా పాఠశాల ఆవరణంలో నిర్మిస్తున్న డైనింగ్ హాల్ నందు జరుగుతున్న గ్రానైట్ పనులను పరిశీలించారు. ఈ హాల్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.15 లక్షలు మంజూరు చేయగా, మిగిలిన ఖర్చును తామే భరించి రూ.50 లక్షలతో పూర్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యారంగంలో మంత్రి నారా లోకేష్ విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తున్నారని, ఆయన స్ఫూర్తితో నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి, బీదం గురునాథ్ యాదవ్, కొప్పల హరినాథ్, జీవి నాయుడు, బాలమాలి శేఖర్, చల్లా చలపతి, సాయి, పాల్గొన్నారు.

మిట్స్‌లో ఘనంగా ఆర్మ్డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టూ బీ యూనివర్సిటీ నందు ఆర్మ్డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ డే కార్యక్రమా న్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ మాట్లాడుతూ ఎన్‌సిసి క్యాడట్స్ యూనివర్సిటీలో సేకరించిన విరాళాలను దేశ విధి నిర్వహణలో గాయపడిన సైనికులకు, యుద్ధంలో అసువులు బాసిన వీర సైనికుల కుటుంబాలకు అందజేయ నున్నట్లు తెలిపారు. దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి, దేశ సరిహద్దులలో శత్రు దేశాల నుండి భారత దేశానికి ఎటువంటి హాని కలగకుండా తమ కుటుంబాలను సైతం వదిలి, విపత్తుల సమయంలో సైతం ప్రజల ప్రాణాలను కాపాడే సైనికులకు మనవంతు సహాయం చేయడం మన బాధ్యత అని తెలిపారు. సైనికుల శ్రేయస్సు కోసం ఈ కార్యక్రమం నిర్వహించి, వారికి కృతజ్ఞతగా ఎన్‌సిసి. క్యాడట్స్ సేకరించిన 15వేల రూపాయలను ఆర్మ్డ్ ఫోర్సెస్ వెల్ఫేర్ ఆర్గనైజషన్ వారికి అందచేస్తామని అయన తెలిపారు. కార్యక్రమంలో యెన్.సి.సి ఆఫీసర్ కెప్టెన్ ఎన్.నవీన్ కుమార్, యెన్.సి.సి విద్యార్థులు పాల్గొన్నారు.

జయరామిరెడ్డి, వెంకటసుబ్బయ్యలకు పరామర్శ

విశాలాంధ్ర-వేంపల్లి: సీనియర్ రాజకీయ నాయకుడు, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయరాం రెడ్డి ఇటీవలనే హైదరాబాదు యశోద ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని వేంపల్లి కి వచ్చారు. అదేవిధంగా సీనియర్ రాజకీయ నాయకుడు ,వైకాపా నాయకుడు అయిన బాబు అల్లుడు వెంకటసుబ్బయ్య ఇటీవలనే బెంగళూరులో శస్త్ర చికిత్స చేయించుకుని వేంపల్లి కి వచ్చారు. ఆదివారం రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు, నామా వినయ్ తదితరులు జయరాం రెడ్డిని, వెంకటసుబ్బయ్యను పరామర్శించి వారి ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు చేసినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా మాలే పాటి హరిబాబు, సెక్రటరీగా పబ్బతి ప్రవీణ్ కుమార్, కోశాధికారిగా మెంటా హరికిషన్ లను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ పబ్బతి దక్షిణామూర్తి, డిస్టిక్ క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ మేడం దినేష్ కుమార్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దిండుకుర్తి నాగభూషణం, రీజియన్ చైర్మన్ సగళా మహేంద్ర బాబు, ప్రస్తుత వాసవి క్లబ్ అధ్యక్షులు రొట్టెల వినోద్ కుమార్, సెక్రటరీ మిట్ట మహేశ్వర్ గుప్తా, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

'ఓట్ చోర్ గద్దె చోడ్'లో పాల్గొన్న కల్చర్ల మస్తాన్ రెడ్డి

విశాలాంధ్ర-పెద్దమండెం: మండలంలో తంబళ్లపల్లి కాంగ్రెస్ నాయకులు కల్చర్ల మస్తాన్ రెడ్డి ఢిల్లీలో జరుగుతున్న గద్దె చోడ్ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు దేశంలో రాహుల్ గాంధీకి ప్రజాదరణ పెరుగుతున్నదని దాన్ని ఓటు చోరీ చేసి కేంద్ర బిజెపిప్రభుత్వం మోసం చేస్తున్నదని చేస్తున్నదని ఆయన తెలిపారు గద్దె చోడ్ భారీ ర్యాలీలో భాగంగా తంబళ్లపల్లె నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు మస్తాన్ రెడ్డి ఢిల్లీలో జరుగుతున్న ర్యాలీని పాల్గొని విజయవంతం అవడంలో ఆయన బంధు ఆయన సహాయం చేశారు ర్యాలీలో పాల్గొన్న ఏపీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వల్లి పీలేరు కాంగ్రెస్ ఇంచార్జ్ బాలినేని సోమశేఖర్ పుంగనూరు ఇన్చార్జ్ మురళి యాదవ్ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ గోపినేని ప్రభాకర్ రాష్ట్ర అడ్వకేట్ జనరల్ సోమశేఖర్ తో కలిసి ర్యాలీలో కంచర్ల మస్తాన్ రెడ్డి పాల్గొన్నారు.

అధికారులు తప్పక పాల్గొనాలి: ఎంపీపీ

విశాలాంధ్ర-చెన్నూరు: నేడు జరిగే మండల సర్వసభ్య సమావేశంనకు ప్రతి అధికారి తప్పక పాల్గొనాలని ఎంపీ పిక్చర్లో సురేష్ యాదవ్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల సమస్యలపై చర్చించేం దుకు అధికారులు ఉండాలని తెలిపారు. ఉదయం 10:30 గంటలకు మండల పరిషత్ సభా భవనం నందు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ, ప్రాథమిక విద్య, వైద్య, గృహ నిర్మాణము, పశు వైద్యము, నాడు నేడు పనులపై, నేషనల్ హైవే, గ్రామీణ త్రాగునీరు, ఉపాధి హామీ, స్త్రీ శిశు సంక్షేమ , స్వయం సహాయక సంఘాల, విద్యుత్ ,కేసికేనాల్, సాంఘిక సంక్షేమ ఉద్యానవన శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించబడుతుందని తెలియజేశారు. ఈ సర్వసభ్య సమావేశానికి మండల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని అలాగే మండల ప్రజా ప్రతినిధులు, జడ్పిటిసి ఎంపిటిసి సభ్యులు సర్పంచులు, అందరూ తప్పక హాజరై ప్రజా సమస్యల పట్ల సమావేశంలో చర్చించవలసినదిగా ఆయన కోరారు.

అర్హులైన ముంపు బాధితులకు నష్ట పరిహారాన్ని అందిస్తాం

ఇన్‌చార్జ్ తహశీల్దార్ శిరీష

విశాలాంధ్ర-అట్లూరు: సోమశిల ప్రాజెక్టు జలాశయంలో ముంపు నకు గురైన బాధిత కుటుంబీకులకు మరో మారు నష్టపరిహారాన్ని అందిస్తామని ఇంచార్జ్ అట్లూరు తాసిల్దార్ శిరీష తెలిపారు, స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఆర్ ఆర్ సౌకర్యాల విషయంలో తమకు న్యాయం జరగలేదంటూ బాధితులు హైకోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు, హైకోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లా సర్వోన్నతాధికారి ఆదేశాల మేరకు సోమశిల ప్రాజెక్టు ముంపు బాధితులను గుర్తించి వారి యొక్క పూర్తి వివరాలను పరిశీలించి వారికి పరిహారాన్ని అందించేందుకు కార్యాచరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు, ముంపు రేషన్ కార్డు, బ్యాంక్ అకౌంట్, ఆధార్ కార్డు నకలు అవార్డుదారులు తదితరవివరాలు వారి వద్ద ఉంచుకోవాలని తెలిపారు. 16, 17, 18, 19న మద్దూరు, చెండువాయి, ఇరువురు, వరికుంట, ఉప్పుటూరు, జొన్నవరం, రంగంపల్లి, మల్లీ నేని పట్నం, గ్రామాలకు చెందిన ప్రజలకు స్థానిక అట్లూరు శ్రీ శక్తి భవనం నందు రెవిన్యూ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. అదేవిధంగా ఆయా సోమశిల ప్రాజెక్టు ముంపు గ్రామాల ప్రజలు శ్రీ శక్తి భవన్‌లో గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, మరియు గ్రామ రెవెన్యూ సహాయకుల తోటి విచారణ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని కావున అవార్డుదారులు వారి యొక్క వివరాలను సంబంధిత టీమ్ లను సంప్రదించి వారి యొక్క పూర్తి వివరాలను అందజేయాలన్నారు, ఈ అవకాశాన్ని ముంపు బాధిత గ్రామాలకు చెందిన ప్రజలు సద్వినియోగపరచుకోవాలన్నారు. పూర్తి వివరాల కోసం స్థానిక అట్లూరు మండల తహసీల్దారు కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

జిల్లా కేంద్రం కోసం కలిసికట్టుగా పోరాడుదాం

తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి

విశాలాంధ్ర-రాజంపేట: సమిష్టి కృషితో అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేటను ప్రకటించేంతవరకు కలిసి పని చేద్దామని రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు అధ్యక్షతన మండల పార్టీ అధ్యక్షులు మేడికొండు రవికుమార్ నాయుడు ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకులతో మండల స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం రాజంపేటకు తీరని అన్యాయం చేసిందని, చేసిన తప్పులను ఒప్పుకోకుండా వైసీపీ వక్రబుద్ధి ప్రదర్శిస్తున్నారని, కలిసికట్టుగా ఐక్యమత్యంతో జిల్లా కేంద్రాన్ని సాధించుకుందామని పార్టీ నాయకులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అన్నమయ్య కీర్తన నృత్య కైంకర్యాన్ని దిగ్విజయం చేయండి

విశాలాంధ్ర-రాజంపేట: ఫిబ్రవరి 1వ తేదీన రాజంపేటలో శివ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో 1008 మంది నృత్య కళాకారులతో నిర్వహించనున్న నోబుల్ ప్రపంచస్థాయి రికార్డు శ్రీ అన్నమయ్య కీర్తన నృత్య కైంర్యాన్ని దిగ్విజయం చేయాలని కౌన్సిలర్ రేనాటి రాఘవేంద్ర వర్మ, సినీ దర్శకులు శివమణి, ప్రముఖ చిత్ర కళాకారులు నాయిని గిరిధర్, ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ బి.సునీల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పూర్వ అభ్యాసనం ఆదివారం జిఎంసి కళ్యాణమండపంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాఘవేంద్ర వర్మ, శివమణి, గిరిధర్, సునీల్ ప్రసంగిస్తూ నృత్య కళ మీద మక్కువతో చిన్నతనంలో సినిమా పాటలకు స్టెప్పులేస్తూ జీవితాన్ని ప్రారంభించిన నృత్య గురువు పెనిగలపాటి శివప్రసాద్ నేడు ఎంతోమందికి ఆదర్శ గురువుగా, శాస్త్రీయ నృత్యానికి మకుటంలా నిలిచారని కొనియాడారు. నృత్య గురువు పెనిగలపాటి శివప్రసాద్ మాట్లాడుతూ ఫిబ్రవరి ఒకటవ తేదీన జరిగే కార్యక్రమానికి నృత్య కళాకారులు సాంప్రదాయ దుస్తులతో హాజరవ్వాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులను లక్కీ డ్రిప్ ద్వారా ఎంపిక చేసిన పదిమంది కళాకారులకు ఐదు రోజులపాటు ఉచితంగా మలేషియా పర్యటన ఉంటుందని తెలియజేశారు. సప్తగిరుల స్వామికి నృత్య నైవేద్యం ఇచ్చే అవకాశం పొందిన ప్రతి ఒక్కరూ ధన్యులని, చిత్తశుద్ధితో ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నృత్య కళాకారులు, తల్లిదండ్రులు, వీక్షకులు పాల్గొన్నారు.

ఆలయాల నిర్మాణాలకు నిధులు మంజూరు

నక్కలవాండ్ల పల్లెలో రాములవారి గుడి భూమి పూజలో డా. మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ ఆలయాల నిర్మాణాలకు మొత్తం రూ. 5.40 కోట్ల నిధులు మంజూరయ్యాయని రాయ చోటి నియోజకవర్గ టీడీపీ నాయకుడు డాక్టర్ మండి పల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని నూలివీడు పంచాయతీ నక్కలవాండ్ల పల్లెలో రూ.60 లక్షల వ్యయంతో నిర్మించనున్న రాముల వారి గుడి భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మాసాపేటలోని యశోద కృష్ణాలయానికి రూ.80 లక్షలు,సంబేపల్లి మండలం పెద్ద బిడికిలోని కోదండ రామాలయానికి రూ.45 లక్షలు, నడిమి రాజుపల్లె రాములవారి దేవాలయానికి రూ.40 లక్షలు, రాయచోటి రూరల్ మండలం సిబ్యాలలోని అనుంపల్లె రాములవారి ఆలయానికి రూ.74 లక్షలు, భోగ్యం పల్లెలు రామాలయానికి రూ.32 లక్షలు, రామాపురం మండలం ముసల్ రెడ్డిగారిపల్లెలో రామాలయ నిర్మాణానికి రూ.32 లక్షలు, దూదేకులపల్లె రామస్వామి ఆలయానికి రూ.28 లక్షలు, పెమ్మాడపల్లిలోని రాముల వారి ఆలయానికి రూ.25 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు.అలాగే ఆలయాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి, భక్తులు పూజలు చేసుకునేందుకు త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం, ప్రజా సేవే నా లక్ష్యం: డీసీసీబీ చైర్మన్



విశాలాంధ్ర-అట్లూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అంటూ ఎలా ముందుకు దూసుకుపోతుందో బద్వేల్ నియోజకవర్గంలో ప్రజాసేవే నా లక్ష్యం అంటూ ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ నారాయణరెడ్డి ప్రజల ముంగిట అలా దూసుకుపోతున్నారు. తన మన అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా పలకరిస్తూ తన చిరునవ్వులతో అందరినీ ఆదరిస్తూ ఎదుటివారి కష్టాలు నష్టాలు నాదే అంటూ ప్రజల సమస్యలు పరిష్కారం చేయడమే తన లక్ష్యంగా భావించి ప్రతి ఒక్కరిని కలుస్తూ వారి ఆరోగ్యాల పై అడిగి తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లడం తన లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగిపోతున్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి ఆనాడు ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ గా బాధ్యతలు ఇచ్చినప్పటి నుండే కాకుండా బాధ్యతలు లేని సమయంలో కూడాఅలాగే బద్వేల్ నియోజకవర్గంలో చురుకుగా తిరుగుతూ అట్లూరు నుండి బద్వేల్ వరకు అన్ని గ్రామాలకు తిరిగి బూత్ కమిటీ లు నియమకల్లో అందరినీ ఒక్కటిగా చేసి ప్రజల మన్నలను ఆనాడే పొందారు. అట్లూరు మండలం తోపాటు బద్వేల్ మండలాలల్లో తన పాత్ర ఎంతో పోషించి తెలుగుదేశం పార్టీ బలోపేతం చేశారు. కానీ కొంతమంది తనను ఎదగకుండా తొక్కే ప్రయత్నం చేసిన తనకున్న తెలివితేటలతో ముందుకు దూసుకునే పోతున్నారు. అయితే తన క్రిషి ఇన్ఫ్రాటెక్ కంపెనీలో సుమారు 2000 మందికి పైగా యువతకు జీవనోపాధి కల్పించారు. సుమారు వంద మందికి పైగా సబ్ కాంట్రాక్టర్లు పనులు కల్పించడం ద్వారా పార్టీ పరంగా వారిని నిలదొకునెందుకు సహాయం చేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఏనాడు వంద రూపాయలు కూడా పార్టీ నుండి ఆశించకుండా పార్టీ కోసం పనిచేయడం అంటే ఆయనకు ఎంతో ప్రీతిపదం. అదేవిధంగా అందరినీ ఆప్యాయతంగా కలుపుకొని అందరూ మనవాళ్లే అంటూ కలుపుకోరు తనం ఉన్న వ్యక్తి మంచూరు సూర్యనారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ అంటే తనకు పిచ్చి పార్టీ కోసం రాత్రి పగలు కష్టపడి పార్టీ ఇచ్చిన పనిని సక్రమంగా చేసి పార్టీ బలోపేతానికే తన లక్ష్యంగా పనిచేసే వ్యక్తిగా నేడు ఎదగాడు అనడంలో ఎటువంటి సందేహమే లేదు. ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమాయే విధంగా చూడడమే ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రజలకు ఎంతటి కష్టాలు నష్టాలు వచ్చిన వారిని ఓదారిస్తూ తన స్తోమత దగ్గర ఆర్థిక సహాయం కూడా చేస్తూ ముందుకు దూసుకుపోతున్నారు. అంతే కాకుండా కష్టపడి పనిచేస్తే తెలుగుదేశం పార్టీ తగిన గుర్తింపు నిస్తుంది అంటూ మంచు సూర్యనారాయణ రెడ్డి ముందుకు సాగుతున్నారు.

అమ్మగారిపల్లెలో వైసిపికి బిగ్ షాక్

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి మండలం అమ్మగారిపల్లిలో వైసిపికి బిగ్ షాక్ తగిలింది. పలు కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. వీరిలో న్యాయవాది ఈశ్వర్‌రెడ్డి టిడిపి కండువాకప్పుకున్నారు. వీరందరినీ టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా బిటెక్ రవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నార న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా పారదర్శక పాలన సాగిస్తున్నారన్నారు. అభివృద్ధిలో అన్ని రంగాలలో కూటమి ప్రభుత్వం దూసుకెళ్తోందన్నారు. రాబోవు రోజుల్లో వేంపల్లి మండలమంతా వసిపి ఖాళీ అవుతుందని ఆయన జోస్యం చెప్పారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధిరెడ్డి, వేంపల్లి మండల ఇన్‌చార్జి రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన సత్రాల అపరిశుభ్రతతో పందుల సంచారం

అవస్థలు పడుతున్న ప్రజలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పరిధిలో ఉన్న భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాలను చేపడుతున్న సత్రాల యాజమాన్యాలు భక్తులు తిని పడేసిన అన్నం ప్లేట్లు బయట పడడంతో అపరిశుభ్రంగా ఉన్నప్పుడు పందులు విచ్చల విడిగా ఆ ప్రదేశాలలో తిరుగుతూ భక్తులకు ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నాయని గతంలో కూడా పంచాయతీ అధికారులు సూచనలను తెలియజేసి డస్ట్ పిన్నెల్ ఏర్పాటు చేసుకోవాలని పంచాయతీ కార్మికులు ఆ ప్రాంతం వచ్చి వాటిని తరలించే విధంగా చూస్తారని అదేవిధంగా అంగళ్ళ యాజమాన్యాలు కూడా చెత్తాచెదారని రోడ్లపై పడేయకుండా డస్ట్ పిన్నులు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు ఇబ్బంది కలిగే పనులు చేయవద్దని ప్రతి ఒక్కరు డస్ట్ పిన్నులు తప్పనిసరి వాడాలన్నారు. దీనివల్ల పందులు కూడా వీధుల్లో తిరగకుండా ప్రజలకు హాని కలక్కుండా ఉంటాయన్నారు. ఈ అపరిశుభ్రం ఉన్నప్పుడే పందులు కుక్కలు అక్కడనే ఉంటూ అపరిశుభ్రం చేసిన వాటిల్లోనే మరింత పరిశుభ్రం చేస్తూ దుర్వాసన ప్రజలకు ఇబ్బందులు కలిగించే పనులు చేస్తున్నాయని ప్రతి ఒక్కరు ప్రభుత్వ అధికారులు పంచాయతీల నిబంధనలను పాటించాలని పంచాయతీ అధికారి తెలియజేస్తున్నారు.

ఉపాధ్యాయురాలిపై సస్పెన్షన్ వేటు

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు మండలం యాదవవారిపల్లె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు భారతిపై సస్పెన్షన్ వేటు పడింది. శనివారం పాఠశాలలో కలుసిత ఆహారం తిని సుమారు 9 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలిసింది. ఈ విషయమై జిల్లా అధికారి ఆరా తీశారు. భోజనం పట్ల నిర్లక్ష్యం వహించిన నేపథ్యంలో ఆమెను సస్పెండ్ చేశారు. ఆ మేరకు సస్పెషన్ ఉత్తర్వులను సంబంధిత అధికారులకు జారీ చేశారు.

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడొద్దు: బిటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: విద్యార్థుల ప్రాణాలతో ఎవ్వరూ చెలగాటమాడొద్దని టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి హెచ్చరించారు. తొండూరు మండలం యాదవవారిపల్లె ప్రాథమిక పాఠశాలలో శనివారం కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన విషయం తెలిసింది. ఈ నేపథ్యంలో స్థానిక ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను ఆదివారం ఆయన పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్య విషయాలను ఆయన వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య అందించాలని వైద్యసిబ్బందికి సూచించారు. విద్యార్థులు పూర్తిగా కోలుకునే వరకు వైద్యుల పర్యవేక్షణంలో ఉండాలని తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు వండిపెట్టే నాణ్యత లోపించడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. పసిపిల్లలతో చెలగాటమాడే బాధ్యులతపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే సంబంధిత అధికారులు కూడా ఎప్పటికప్పుడు తనిఖీలు, పర్యవేక్షణ ఉండాలని ఆయన డిమాండ్ చేశారు.

కడప-బెంగళూరు రైల్వేలైన్ నిర్మాణాన్ని పునరిద్దరించాలి

విశాలాంధ్ర-పులివెందుల: కడప - బెంగుళూరు రైల్వే లైన్ నిర్మాణాన్ని తిరిగి పునః ప్రారంభించాలని సామాజిక విశ్లేషకులు సదా ఓబులరెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ కడప బెంగుళూరు రైల్వే లైన్ నిర్మాణం 2008లో ప్రారంభమైందన్నారు. తరువాత వచ్చిన ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. రాయలసీమ వెనుకబడిన కరువు ప్రాంతం రైతులు, వ్యాపారస్తులు అనేక వర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగ పడే రైల్వే లైన్ నిర్మాణం అర్ధాంతరంగా నిలిచి పోవడం కడప ఉమ్మడి చిత్తూరు జిల్లాల పజలు తీవ్ర నిరాశకు గురవుతున్నారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సొంత జిల్లా కు కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. రైతులు పండించిన పంటలు అరటి చీనీ దానిమ్మ పండ్ల రవాణాకు ఉపయోగ పడుతుదని తెలిపారు. రాయలసీమ ప్రాంత లోకసభ సభ్యులు ప్రస్తుత లోకసభ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 అమలు కాని పరిస్థితుల్లో, ఆర్థిక లోటు భర్తీ చేయ నేపథ్యంలో కడప - బెంగుళూరు రైల్వే లైన్ నిర్మాణానికై ఖర్చు పూర్తి కేంద్రం ప్రభుత్వమే భరిస్తూ 100శాతం నిధులు మంజూరు చేయాలని రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, రాయలసీమ ప్రాంతం ప్రజా ప్రతినిధులందరూ ముక్తకంఠంతో డిమాండ్ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ రోజు కోసం రాయలసీమ ప్రజలు ఎదురు చూస్తుంటారని తెలిపారు. ఆ మేరకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

విద్యార్థులకు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక ప్రభుత్వాస్పత్రిలో వైద్య చికిత్స పొందుతున్న తొండూరు మండల విద్యార్థులకు ఆదివారం పండ్లు పంపిణీ చేశారు. టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి ఆదేశాల మేరకు తాము పండ్లను పంపిణీ చేసినట్లు టిడిపి యువనాయులు సాయికృష్ణారెడ్డి ఈ సందర్బంగా తెలిపారు. కార్యక్రమం ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డిని కలిసిన గ్రంధాలయ చైర్మన్ భాను

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని ఆదివారం గంధాలయ సంస్థ చైర్మన్ దాసరి భానుప్రకాష్ కలిశారు. ఈ సందర్బంగా భానుప్రకాష్ చైర్మన్‌గా ఎంపిక కావడం పట్ల రామగోపాల్‌రెడ్డి అభినందించారు. జిల్లాలో గ్రంధాలయాల అభివృద్ధికి ఆయన కృషి మరింత ఫలప్రదంగా ఉండాలని ఆకాంక్షించారు.

రెడ్డమ్మ తల్లి చిత్రపటం బహుకరణ

విశాలాంధ్ర గుర్రంకొండ: మదనపల్లి లో ఆదివారం మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్ పాయి కాంస్య విగ్రహావిష్కరణ కు విచ్చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ను రెడ్డమ్మ దేవస్థాన వస్త్రం తో శేషాద్రి నాయుడు దేవస్థాన పూజారి ఆనంద్ రెడ్డి తదితరుల ఆధ్వర్యాన సత్కరించి అమ్మ వారి చిత్ర పటం బహుకరించి ప్రసాదాలు అందించినారు. గుడి విశేషాలు అడిగి తెలుసుకున్న మాధవ్ ఈసారి పర్యటన లో ఆలయం సందర్శిస్తానని అన్నారు. గుర్రంకొండ కోట లోని నరసింహ ఆలయం వినాయక మండపం తదితర విషయాల ను శేషాద్రి నాయుడు ఆయనకు వివరించారు. కార్యక్రమం లో పొత్తూరి శ్రీకాంత్, పరస అమర, మురళి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్యమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యుల సమావేశం

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు నియోజకవర్గంలోని గండబోయినపల్లి శ్రీ సత్యమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యుల సమావేశం ఆదివారం ఆలయ కమిటీ అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదటగా సత్యమ్మ తల్లికి కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సమావేశమైన కమిటీ సభ్యులు ఆలయ కమిటీ కార్యదర్శి సద్దల చక్రపాణిఇటీవలే డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నతి పొందిన సందర్భంగా ఆయన్ని కమిటీ సభ్యులు దృశ్యాలువా కప్పి పూజారి వేద ఆశీర్వాదం పలికి అభినందనలు తెలియజేశారు. మరో కమిటీ సభ్యులు విజయభాస్కర్ రెడ్డి మరణించి 11 నెలలు అయిన సందర్భంగా ఆయన ఆత్మ శాంతించాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం సద్దల చక్రపాణి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న నిలువెత్తు అమ్మవారి విగ్రహ ఆవిష్కరణ ఆలయంలో నవగ్రహ విగ్రహాలు ప్రతిష్టాపన ఆలయరాజగోపర పనులు గురించి పౌర్ణానికి జరగాల్సిన పూజల గురించి ఆలయ అభివృద్ధి గురించి కమిటీ సభ్యులతో కలిసి నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశంలో సభ్యులు అమరనాథ్ రెడ్డి రమేష్ డీలర్ సత్యనారాయణ రెడ్డి, గ్రామస్తులు సుధాకర్ రెడ్డి సత్యారెడ్డి పూజారి ఉత్తన్న స్వామి కృష్ణప్ప పాల్గొన్నారు.

ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

ఎపిటీఎఫ్ రాష్ట ఉపాధ్యక్షుడు శ్యాం సుందర్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎపిటిఎఫ్ రాష్ట ఉపాధ్యక్షుడు శ్యాం సుందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ప్రొద్దుటూరులోని ఎపిటిఎఫ్ కార్యాలయం లో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అధికారం చేపట్టి ఎడాదిన్నర పూర్తయినా అమలు చేయకుండా సాచివేత దోరణి అవలంబిస్తొం దన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మెరుగైన పిఆర్సీ, సకాలంలో డిఎలను, అన్నిరకాల బకాయిల ను చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం అమలు చేయడం లో జాప్యం చేస్తోందన్నారు. 2023జూలై నుంచి 12వ పిఆర్సీ అమలులోకి రావాల్సి ఉన్నప్పటికి కనీసం 12వ పిఆర్సీ కమీషన్ ను కూడా నియమించ లేదన్నారు. పిఆర్సీ కమీషన్ ను నియమించి వెంటనే 30శాతం మధ్యంతర బృతిని ప్రకటించాలన్నారు. జూలై 2024 నుంచి ఇప్పటి వరకు మూడు విడతల బకాయిలను చెల్లించాల్సి ఉందన్నారు. సరెండరు లీవు బిల్లులను ట్రెజరీలకు సమర్పించి మూడు సంవత్సరాలైనా ఇంత వరకు డబ్బులను చెల్లించలేదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు రావాల్సిన 11వ పిఆర్సీ బకాయిలను, కరువు భత్యం బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. సిపియస్ ఉద్యోగులకు పెన్షనర్లకు కరువు భత్యం బకాయిలను నగదు రూపంలో చెల్లించాలన్నారు. రాష్ట ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు చెల్లించాల్సిన దాదాపు ముఫై వేల కోట్ల రూపాయల బకాయిలను ఎప్పుడు ఏ విదంగా చెల్లిస్తారో స్పష్టం చేయాలన్నారు. ఇన్ సర్వీసు టీచర్లను టెట్ నుంచి మినహాయింపు నివ్వాలన్నారు. బోధనేతర కార్యక్రమాల నుంచి టీచర్లను మినహాయించి బోధనకు మాత్రమే పరిమితం చేయాలన్నారు. టీచర్ల ఉమ్మడి సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించాలని అన్నారు. సమావేశంలో ఎపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, ప్రొద్దుటూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుబ్బారెడ్డి, సయ్యద్ భాషా, జిల్లా కౌన్సిలర్లు సుబ్బయ్య, ప్రభాకర్ రెడ్డి, దామోదర్, సీనియర్ నాయకులు క్రిష్ణారెడ్డి, గురివిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకులు గ్రామంలోకి రావడంతో నిరసన

- గ్రామం మొత్తం ఇళ్లకు తాళాలు వేసి వదిలి వెళ్లిన వైనం
- గ్రామస్తులను ఇళ్ల వద్ద ఉండాలని పోలీసులు ఒత్తిడి

విశాలాంధ్ర-వేంపల్లి: మండలంలోని అమ్మగారి పల్లె గ్రామంలోకి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి), నాయకులు రావడంతో గ్రామస్తులందరూ నిరసన వ్యక్తం చేశారు. గత కొన్ని ఏళ్లుగా ఆ గ్రామస్తులందరూ వైఎస్ఆర్సిపిలో కొనసాగుతున్నారు. మొట్టమొదటిగా టిడిపి నాయకులు గ్రామస్తులను ప్రలోభాలకు గురిచేసి ఆ గ్రామంలో ఉన్న అడ్వకేట్ వెన్నపూస. ఈశ్వర్ రెడ్డితో పాటు రెండు కుటుంబాల సభ్యులు వైఎస్ఆర్సిపి నుంచి టిడిపిలోకి చేర్చుకునే క్రమంలో టిడిపి నాయకులందరూ పార్టీ కండువాలను వేసేందుకు ఆ గ్రామంలోకి వచ్చారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులందరూ వారి ముఖాలను చూడకూడదని ఉద్దేశంతో గ్రామం మొత్తం ఇళ్లకు తాళాలు వేసి వెళ్లి పోయారు. గ్రామస్తులందరూ పెండ్లి మర్రి మండలం నంది మండలం గ్రామం వద్ద ఉన్న కొండ గంగమ్మ వద్ద విందును ఏర్పాటు చేసుకున్నారు. దీంతో తెలుగుదేశం పార్టీ కి నిరసన సెగ తగిలింది. గ్రామంలో గ్రామస్తులు ఎవరూ లేకపోవడంతో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి ఖంగుతిన్నారు. గ్రామస్తులందరూ ఏకతాటిగా గ్రామం వదిలి వెళ్లి వైయస్సార్సీపీకి సంఘీభావంగా గ్రామస్తులందరూ మూడు కిలోమీటర్ల దూరంలో డిన్నర్ ఏర్పాటు చేసుకుంటుంటే పోలీసులు మీరు చేసుకునేదానికి వీలులేదని అనుమతి ఇవ్వలేదు. పోలీసులు టిడిపి నాయకులకు వత్తాసు పలుకుతూ గ్రామస్తులందరినీ ఊర్లోనే ఉండాలని ఒత్తిడి తీసుకొచ్చారు. కానీ పోలీసులను లెక్కచేయకుండా వారి ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా తమ ఇళ్లకు తాళాలు వేసి వేరే ప్రాంతానికి వెళ్లిపోయారు. టిడిపి నాయకులు, పోలీసులు ఎన్ని ఇబ్బందులు గురిచేసినా వైఎస్ఆర్సిపి వెంటనే నడుస్తామని ఉంటామని గ్రామస్తులు తేల్చి చెప్పారు. ఎన్నడూ లేనివిధంగా టిడిపి నాయకులు గ్రామంలో అడుగుపెట్టడంతో ఊరు వదిలి రావాల్సి వచ్చిందని గ్రామస్తులు అంటున్నారు.

కొండ కింద వారి పల్లె తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : కొండ కింద వారి పల్లి తాగునీటి సమస్యను పరిష్కారం చేయాలని సిపిఐ (ఎం ఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్)లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్ మాట్లాడుతూ మండల పరిధిలోని మాధవరం గ్రామం కొండ కింద వారి పల్లెలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని వెంటనే సమస్యను పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు కొండ కింద వారి పల్లెలో సింగల్ ఫేస్ మోటర్ చెడిపోయి 15 నెలలు అవుతున్న అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు స్థానిక ప్రజలు అధికార పార్టీ నాయకులకు అలాగే అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు వాపోయారని ఆయన తెలిపారు కనీసం ఉన్న సింగల్ ఫేస్ మోటర్ రిపేరు చేయలేని అధికారుల పై

తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు స్థానికులు ఉదయం లేవగానే ఖాళీ బిందెలతో వ్యవసాయ బోర్ల వద్ద పడికాపులు కాస్తూ చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు అదేవిధంగా దారి సమస్య అలాగే ఉందన్నారు. 30 కుటుంబాలు ఉన్న ప్రజలు ప్రతిరోజు తాగునీటి కోసం నానా అవస్థలు పడుతున్నారని అలాగే వ్యవసాయ బోర్ల వద్దకు వ్యవసాయ బావుల వద్దకు పోయి నీళ్లు తెచ్చుకుంటూ జీవనం సాగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు మాధవరం పంచాయతీ అధికారులకు ఇవి పట్టవా అని వారిని విమర్శించారు. 15 నెలలుగా తాగునీటి కోసం 30 కుటుంబాల వారు పడుతున్న ఇబ్బందులు అధికారులకు అధికార పార్టీ నాయకులు ఏమాత్రం పట్టలేదని ఆయన అన్నారు ఇప్పటికైనా అధికారులకు ఏమాత్రం ప్రజల పైన చిత్త శుద్ధి ఉంటే తక్షణమే కొండ కింద వారి పల్లి ప్రజలకు తాగిన సమస్యను పరిష్కరించి దారి సమాసం కూడా పరిష్కారం చేయాలని ఆయన వారికి హితువు పలకారు లేని పక్షంలో సిపిఐ(ఎంఎల్)లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలన్నీ ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ నాయకులు పెద్దన్న మల్లికార్జున బాదిత ప్రజలు పాల్గొన్నారు.

బాతులే మా జీవనాధారం

విశాలాంధ్ర-రామాపురం : ప్రతిరోజు కూలి నాలి చేసుకుంటూ జీవనాధారం చేసే వారమని కూలి పనులు కూడా లేకపోవడంతో బాతులను పెంచుకుంటూ తన కుటుంబము జీవనం సాగిస్తున్నామని చిత్తూరు జిల్లా పట్టణానికి చెందిన పలువురు బాతుల యజమానులు తెలిపారు. పదివేల రూపాయలు పెట్టుబడితో 10వేలు బాతు పిల్లలను పెంచుకుంటూ మూడు. నాలుగు నెలలు పాటు పెంచుకుంటే రెండు లక్షల వరకు లాభం వస్తుందని వారు పేర్కొన్నారు. బాతుల యజమానులు ఇదే ఒక వృత్తిగా చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని వారు తెలిపారు. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లా రామాపురం మండలం కసిరెడ్డిగారిపల్లి గ్రామ పంచాయతీలో పరిధిలోని వడ్డేపల్లి సమీపం లోని భూముల యందు గుడారములు ఏర్పాటు చేసుకొని తమ కుటుంబ సభ్యులు భార్యా భర్త పిల్లలతో సహా ఇక్కడే ఉండి బాతులను పంటపొలాలు.సాగు భూములు.గట్లు. చెరువులు. వంకలలో పెంచుకుంటూ జీవనం సాగిస్తున్నామని వారు తెలిపారు. ఇకనైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని తమకు ఆర్థిక సహాయం అందిస్తే మరింత మెరుగుపరుచుకొని కుటుంబాలను పోషించుకుంటామని వారు తెలిపారు.

సయ్యద్ సమీరుద్దీన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- గుర్రంకొండ : సయ్యద్ సమీర్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించి, శుభాకాంక్షలు తెలిపారు.డాక్టర్ స్ కే బాషా రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు బీహీదాయతుల్లాహ్ హుస్సేని బిజిల్లా మైనారిటీ జాయింట్ సెక్రటరీ గౌస్ బాషాబీ గుర్రంకొండ మండల కన్వీనర్ ఫైరోజ్ ఖాన్ మండల మైనారిటీ అధ్యక్షులు ఖాజా అర్షద్ జకీర్ ఆరిఫ్ త తదితరులు పాల్గొన్నారు.

అవినీతి, అబద్దాలకు మారుపేరు ఆది.. ఎమ్మెల్యేపై ఎమ్మెల్సీ ఆగ్రహం

విశాలాంధ్ర - మైలవరం : జమ్మలమడుగు శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి అవినీతికి, అబద్దాలకు మారుపేరుగా నిలుస్తున్నారని ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి ఆరోపించారు. ఆదివారం ఉదయం జమ్మలమడుగు లోని వైసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎమ్మెల్యే అధికారం అడ్డుపెట్టుకుని మొత్తం చిత్రావతి,పెన్నా నదులు, ఫ్యాక్టరీల వద్ద కమిషన్లు దోచుకుంటూ అవినీతికి పాల్పడుతు నెలకు మూడు కోట్ల రూపాయలకు పైగా దండుకుంటు అవినీతి లో కురుకుపోతు నీతులు చెబుతున్నామని ఘాటుగా విమర్శించారు. ఎమ్మెల్యే బతకంతా కేవలంఅవినీతి, అబద్దాలతోనే బతుకుతున్నారని అందులో భాగంగానే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి పై విమర్శలు చేయడాన్ని ఖండించారు. ఆది తాను నీతి నిజాయితీపరుడని తనపై విమర్శలు చేస్తే ఊరుకోనంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ బెదిరింపులకు భయపడే వారు ఎవరు

ఇక్కడ లేరని నీ నిజాయితీ ఏందో పులివెందుల జడ్పిటిసి ఎన్నికల్లో దొంగ ఓట్లు వేయించి నీ నిజాయితీ నిరూపించుకున్నావని ఎద్దేవా చేశారు.నీ నిజాయితీ ఎలాంటిదో రాష్ట్ర మొత్తం ప్రత్యక్షంగా చూశారన్నారు. జమ్మలమడుగు నియోజవర్గం నుంచి వేలాది మందితో దొంగ ఓట్లు వేయించిన ఘనత నీకే దక్కుతుందన్నారు.ఆది అంటే అవినీతి, అబద్ధమని నియోజకవర్గంలో పాటు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని రాజకీయ బిక్ష పెట్టిన వైయస్ జగన్మోహన్ రెడ్డిని విమర్శించే స్థాయి కానీ అర్హత గాని నీకు లేకున్నా పదేపదే విమర్శలు చేస్తున్న ప్రజలందరూ పట్టించుకోకపోవడంతో భారతమ్మ పై విమర్శలు చేస్తున్నామని నీలాంటి అవినీతి, దగాకురు రాజకీయ నాయకులు ఎవరు కూడా లేరని దుయ్యబట్టారు. అధికారం ఎక్కడుంటే అటువైపు పరుగులు తీసే మనస్తత్వం కలిగే నీ చరిత్ర ప్రజలందరికీ తెలుసునని తెలిపారు. అవినీతికి అబద్ధాలకు మారుపేరుగా ఉన్నారని ఘాటుగా విమర్శించారు.రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు మున్సిపాలిటీ ఎన్నికల్లో కచ్చితంగా తమ వైఎస్ఆర్సిపి తరఫున అభ్యర్థులు నిలబెట్టి తీరుతామని నువ్వు ఎలాంటి బెదిరింపులకు దౌర్జన్యాలకు పాల్పడిన వాటిని దీటుగా ఎదుర్కోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. వైఎస్ఆర్సిపి నాయకులకు రాబోయే ఎన్నికల్లో సూదులతో గుచ్చుతా అని ప్రగల్బాలు పలుకుతున్నావని ప్రజలు కూడా 2029 ఎన్నికలలో నీకు సూది వేసి శాశ్వతంగా రాజకీయ సమాధి చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఇప్పటికైనా నీ స్థాయి నీ బ్రతుకు ఏమిటో తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధికార ప్రతినిధి మోహన్ రెడ్డి, పెద్దముడియం మండల పరిశీలకులు జగదీశ్వర్ రెడ్డి నవాబుపేట భాస్కర్ రెడ్డి, రామాంజనేయులు, పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

చట్టసభల్లో 50% రిజర్వేషన్ కనిపించాలి

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ :సమస్యల సాధనకు జాతీయ స్థాయిలో ఉద్యమించాలని అన్నమయ్య జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం, బీసీ పెన్షనర్స్ ఉద్యోగ సంఘం అధ్య క్షురాలు దివిటీ పద్మ యాదవ్ మన ప్రధాన డిమాండ్చేశారు. పార్లమెంట్ శీతా కాలం సమావేశాలు జరుగుతున్నందున అన్ని రాజకీయ పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు. 1. చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్లు 2. మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు 33% సబ్కోట 3. ప్రైవేట్ రంగంలో బీసీలకు రిజర్వేషన్లు 4. హైకోర్టు సుప్రీంకోర్టుల జడ్జిల నియామకంలో రిజర్వేషన్లు 5. జనగణలో బీసీల కుల గణన చేపట్టాలి 6. నామినేటెడ్ పదవులు జనాభా దామాషా ప్రకారం బీసీలకు కేటాయించాలని 7. కేంద్ర ప్రభుత్వం బీసీలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి 8. బీసీలకు క్రిమిలేయర్ తొలగించాలి 9. జాతీయస్థాయిలో బీసీలకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి 10. ఈ డిమాండ్స్ తో జంతర్ మంతర్ దగ్గర జరుగు మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

వైసీపీ కార్యకర్తలకు అండగా ఉంటాం

నేతలు గిరిధర్ రెడ్డి, మోహన్ రెడ్డి. ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి హామీ

విశాలాంధ్ర-మైలవరం : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటామని వైసీపీ రాష్ట్ర నేత గిరిధర్ రెడ్డి, జిల్లా నేత మోహన్ రెడ్డి, పెద్దమూడియం మండల పరిశీలకులు చిన్నకొమెర్ల సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం మండలంలోని తొర్రివేముల, నార్జామ్ పల్లె గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిశీలకులు గిరిధర్ రెడ్డి, మోహన్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైసిపి జెండాలను గ్రామాల్లో ఎగరడంతోపాటు మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేసుకుందామని పిలుపునిచ్చారు. పార్టీని గ్రామస్థాయి నుంచి పటిష్టం చేసేందుకు ఈ గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కమిటీలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని కమిటీ సభ్యులందరూ కలిసీ కలసికట్టుగా పనిచేసే పార్టీని పటిష్టం చేసేందుకు శక్తివంతన లేకుండా కృషి చేయాలని కోరారు. కమిటీ సభ్యులందరూ నిత్యం ప్రజల్లో ఉండి వారి సమస్యలను తెలుసుకొని వాటిని ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నేత నారవు రెడ్డి మోహన్ రెడ్డి,పెద్దముడియం పరిశీలకులు చిన్న కోమెర్ల ర్ల సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, బీసీ నేత రామాంజనేయులు,వినయ్ కుమార్ రెడ్డి,నార్జంపల్లె శివారెడ్డి, వద్దిరాల ఉపసర్పంచ్ కులయప్ప, దోడియం కిషోర్ కుమార్ రెడ్డి, నక్కోనిపల్లె రంగారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, వద్దిరాల సోషల్ మీడియా ప్రతినిధి ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాటిచ్చాడంటే చేసేస్తాడంతే..

కిషోర్కుమార్రెడ్డిని మంత్రి పదవికి సీఎం హామీ
టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం నింపిన చంద్రబాబు

విశాలాంధ్ర- పీలేరు : 2024లోసార్వత్రిక ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పీలేరు బహిరంగ సభలో టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మదనపల్లె ను జిల్లా చేస్తూ కిషోర్ కుమార్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తానని బహిరంగ సభలో స్వయాన నారా చంద్రబాబు నాయుడు వాగ్దానం చేశారు దీంతో టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం నెలకొని నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి జరిగిన సార్వత్రిక ఎన్నికలలో పీలేరు నియోజకవర్గంలో దాదాపు 25వేల పై చిలుకు ఓట్లతో భారీ మెజార్టీతో గెలిపించారు అధికారంలోకి వచ్చిన టిడిపి పార్టీ ప్రస్తుతం 18 నెలలు అయిన తర్వాత మదనపల్లెను జిల్లా చేస్తూ అలాగే పీలేరు రెవెన్యూ డివిజన్ గా ప్రకటించారు.ఇక మిగిలింది మదనపల్లె జిల్లా గెజిట్ విడుదల అయిన తర్వాత ఈ జిల్లాకు ప్రత్యేకంగా పేదల పాలిటి పెన్నిధి సమస్యలను తన సమస్యగా భావించి పరిష్కరించే కర్త ముఖ్య నాయకుడు పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి మంత్రి పదవి దక్కేఅవకాశం దాదాపు వంద శాతం ఖరారైనట్లు భావన.పీలేరులో బహిరంగ సభలో స్వయానప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించిన



తర్వాత టిడిపి శ్రేణుల్లో తమ నాయకుడు కిషోర్ కుమార్ రెడ్డిని మంత్రి చేస్తారన్న ఆశాభావంవందశాతం రెట్టింపు ఉత్సాహం నెలకొని ఉంది.జనవరి 26వ తేదీ మదనపల్లె జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవాలన్న నేపథ్యంలో నూతన మదనపల్లి జిల్లాలో నూతన సంవత్సరంలో మంత్రిగా కిషోర్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవాలు జరుగుతాయన్న ఆశాభావం టిడిపి శ్రేణుల్లో ప్రచారము ఊపందుకుంది. ఎక్కడ చూచినముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ, వాగ్దానం, పైగా చంద్రబాబుమాటిచ్చాడంటే చేసేస్తాడంతే అనే మాటలు చర్చనీయాంశంగా మారింది.